


# జయదేవ్ కార్టూన్లు



## 2018లో

## ఉగాది, స్వాతంత్ర్యదినోత్సవం, దీపావళి పండుగలకు మాత్రమే ప్రత్యేక సంచికగా వెలువడుతుంది!

నవంబరు, 2017 సంచిక తర్వాత చందాదారుల వ్యవస్థ రద్దవుతోంది!
సరికొత్త ప్రణాళిక ప్రకారం :

✪ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) (400 పేజీలు) 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ఐదవ భాగంగా శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాదికి ముందే ఖచ్చితంగా వెలువడుతుంది!

✪ బకాయిలు లేని చందాదారులందరూ ఈ ప్రచురణలో పాక్షికంగా పరోక్ష భాగస్వాములు కాబోతున్న కారణంగా వారందరికీ ఉచితంగా పంపబడుతుంది.

✪ మిగతా వారికి కనీస మద్దతు ధర : రు. 1,400/-, రవాణా ఖర్చులు కలిపి! వారందరూ తప్పనిసరిగా ముందుగా సొమ్ము పంపించాలి.

✪ ✪ ✪

✪ 'రచన స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచిక' (240 పేజీలు) సకాలంలో వెలువడుతుంది. కనీస మద్దతు ధర : రు. 440/-కు మించదు, రవాణా ఖర్చులు కలిపి!

✪ 'రచన దీపావళి ప్రత్యేక సంచిక' (400 పేజీలు) సరైన సమయానికి వెలువడుతుంది. కనీస మద్దతు ధర : రు. 800/-కు మించదు, రవాణా ఖర్చులు కలిపి!

✪ ఈ రెండు ప్రత్యేక సంచికలనూ పొందడానికి 96వ పేజీలోని 'అంగీకారపత్రం' పంపడం తప్పనిసరి!

✪ ఈ ప్రత్యేక సంచికల కనీస మద్దతు ధరలను కేవలం వాటి తయారీకయ్యే ఈనాటి ఖర్చులను బట్టి అంచనా వేసి సూచించడమైంది.

✪ ✪ ✪

సరికొత్తగా పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' (మొదటి 4 భాగాల) తయారీలో 89% పని పూర్తయి క్లిష్టమైన ఆఖరి దశకు చేరేము.
విడుదల : సంక్రాంతి - ఉగాది మధ్య కాలంలో!
ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!
పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా
అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!



ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

సంపుటి : 17
సంచిక : 8
నవంబరు : 2017

# రచన ఇంటింటిపత్రిక

306

పేజీలు : 140
వెల : రు. 50/-

ముఖచిత్రం :: రచనాసత్య :: చిత్రకారుడు : బాపు (1994)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

సంపాదకీయం : 5

## కథ-కమామీషు

### 'ఋ స్మరణీయం'

అనగనగా ఒక మంచి కథ : **ఆఖరిదశ**
– రాచకొండ విశ్వనాథశాస్త్రి 14-17

### పెద్ద కథ

ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...
మరొక్క ఏడాది! (అను) బ్రహ్మరాత
- బీనాదేవి 44

### శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 306 – నిర్వహణ : సుధామ 8
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 13
ఫేమిలీ ఆల్బమ్ – మల్లాది వెంకట కృష్ణమూర్తి 98
సాహితీ వైద్యం - వసుంధర 112
ఉత్తరరచన 135

### కార్టూన్లు

జయదేవ్ 2

### కథలు

చేపా... చేపా... ఎందుకు ఎండలేదు?
– జొన్నలగడ్డ రామలక్ష్మి 18
గణిక వలపు – పాలెపు బుచ్చిరాజు 22
అనువాద కథ ... హిప్పీ పిల్ల
– కొంకిణి : చంద్రకాంత్ నేని
– తెలుగు : కమలాసనుడు 27
మంగళహారతి – ఇంద్రగంటి జానకీబాల 34
శాంతము లేక... – పి.వి. శేషారత్నం 38
కథాపీఠం కథ ... దర్జీ సిద్ధాంతి
– ఎలక్ట్రాన్ 60
కనువిప్పు (పాఠం)
– కె.వి.ఎస్. యోగానంద్ 73
వెంటాడే జ్ఞాపకాలు – పి.బి. రాజు 75
నిజమే... కానీ... – గుడ్లదొన సరోజినీదేవి 81
న్యూ యాటిట్యూడ్ – రాగ్ సావేరి 87
ఎదుర్రాయి – పాంగ్రంకి సుబ్రమణి 92
ఒక్క ముడి చాలు చంపడానికి!
– కాశీభొట్ల సత్యనారాయణ 108
అమ్మ కావాలా? ఆటబొమ్మ కావాలా?
– పోడూరి కృష్ణకుమారి 119

### ప్రత్యేక రచనలు

కిరణ్‌ప్రభ : 11 :: 'సిరివెన్నెల' సీతారామశాస్త్రి : 12
కారాగారి ఓ అజ్ఞాత అభిమాని (?) : 124

వచ్చే సంచిక....
'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) :: (400 పేజీలు :: రు. 1400/-)
'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ఐదవ భాగంగా
శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాదికి వెలువడుతుంది!

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా




రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!


**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

***సంపాదకుడు***
**వై. వి. యన్. ఆర్. యన్. తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'


## సంపాదకీయం

**సవాళ్లు బాధ్యతను మరింతగా పెంచుతాయి. సవాళ్లు లేని జీవితం గెలుపును ఇవ్వలేవు. బాధ్యతను విస్మరించడంగానీ, దాని నుంచి పారిపోవడంగానీ చేస్తే జీవిత పరమార్థమే అగమ్యగోచరమౌతుంది. అలాంటి జీవితం నిరర్థకం!**

**సరికొత్త ప్రణాళిక గురించి సూచనలు, సలహాలు :**

*'ఎలాగూ ఉగాది ప్రత్యేక సంచికను 'రచన విహంగ వీక్షణ సంపుటి'కి ఐదవ భాగం అంటున్నారుగదా... దాన్లో అన్ని మంచి రచనలూ రావడం సాధ్యం కాదుగదా... అందుకే ఇదివరలో 'చందమామ'లో పాతికేళ్లనాటి కథ అని వేసేవారు... అలాగే మీరూ కొనసాగించవచ్చుగదా'* – అలా చేస్తే 'రచన విహంగ వీక్షణ సంపుటి' అస్తిత్వం దెబ్బతింటుంది. సూచన బావున్నా, ద్వారం మూసేయకుండా ప్రస్తుతానికి, అంగీకరించలేకపోతున్నాము.

*"ఆనాటి ఆంధ్రపత్రిక కథలు... అలనాటి బాపు బొమ్మలతో" పుస్తకం విడిగా వేసే బదులు ప్రత్యేక సంచికలలో వేస్తూండవచ్చును'*

– ప్రత్యేక సంచికల ఆలోచన చేస్తున్నప్పుడు మీ ఆలోచనే మాకూ వచ్చింది. అందుకే దాన్నిదివరలో రెండు భాగాలని ప్రకటించినా ఇప్పుడు ఒకటే వేస్తున్నది.

*'సంక్రాంతికీ, ఉగాదికీ ఎనిమిది వారాలే తేడా... 'రరవి వి సంపుటి'ని ఉగాది సంచికతో కలిపే పంపవచ్చు... ఖర్చు కలిసొస్తుంది... శ్రమ కూడా తగ్గుతుంది'*

– సూచన మాకు అనుకూలంగానే ఉందిగానీ రెండింటి అచ్చు పనులకూ మధ్య దూరం రెండు వారాలు మించకుండా ఉంటేనే ఆ విధంగా చేయగలము.

**ప్రచురింపబడే ప్రతీ కథా మంచిదీ కాదు... గొప్పదీ కాదు. అలనాటి కథలు ఏవైనా ఇప్పటికీ గుర్తుకొస్తే అవి గొప్పవి కాకపోవచ్చేమోగానీ ఖచ్చితంగా మంచివే అయి ఉంటాయి... రెండో మాట లేదు.**

ఇదే ఆలోచనతో 'రచన' ప్రారంభ సంచిక నుంచీ 'అనగనగా ఒక మంచి కథ' శీర్షికన అలనాటి మంచి కథలను ప్రచురిస్తూ వస్తున్నాము.

మరో రచనాభిమాని అడిగిన ప్రశ్న – *'అన్నీ ప్రత్యేక సంచికలంటున్నారు... వాటి రూపురేఖలెలా ఉంటాయి?'*

– ఇప్పుడు 'రచన'లో వస్తున్న శీర్షికలన్నీ యథాతథంగా ఉంటాయి. పజిలింగ్ పజిల్ ఫలితాలు ఈ సంచికలో ఇచ్చినట్లుగానే ఆ సంచికలలోనూ ఇవ్వబడుతాయి. కథలు, ప్రత్యేక రచనలు, కార్టూన్లు, ఒక చిన్న నవలికతో పాటుగా తగినన్ని అలనాటి మంచి కథలు ఉంటాయి. సీరియల్స్ ఉండవు.

**సృజనాత్మకత ఎప్పుడూ తప్పకుండా అభిరుచిని బట్టే ఉంటుంది. అభిరుచి గాడి తప్పనంత కాలం చేసే పనిని ప్రేమిస్తే ఫలితం అనంతమైన ప్రేమను నలుగురికీ పంచిపెతుంది.**

**తద్వారా సృజనాత్మకతకు సార్థకత చేకూరుతుంది.**

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*లో రాదగిన రచనలన్నీ చోటు సంపాదించుకోవడం అన్నది జరగని పని. వచ్చేవన్నీ వాటి మకుటాలు చూడగానే జ్ఞాపకాల పొరలను చీల్చుకుని నాకు గుర్తొచ్చినవి మాత్రమే! ఇన్నేళ్ల తర్వాత కూడా అవి గుర్తొచ్చాయంటే అవి గొప్పవి కాకపోయినా మంచివే అన్నది నా నమ్మిక!

రచనాభిమానుల అభిప్రాయం ఏమిటో చూడాలి!

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

## రద్దవుతున్న 'రచన' చందాదారుల వ్యవస్థ!!!

2018 నుంచీ ఉగాది, స్వాతంత్ర్యదినోత్సవం, దీపావళి పండుగలకు ప్రత్యేక సంచికలను వెలువరించాలన్న నిర్ణయం తీసుకున్న దరిమిలా ఇప్పుడున్న 'రచన' చందాదారుల వ్యవస్థ రద్దవుతున్నది. ఆ కారణంగా :

1. 2018 నుంచి ప్రచురింపబడే ప్రత్యేక సంచికలకు ముందుగా సొమ్ము పంపాల్సిన అవసరం లేదు. ఆ పుస్తకాలు మీకు అందిన మీదటనే సొమ్ము పంపవలసి ఉంటుంది. అయితే, సౌలభ్యం కోసం అలా పంపగలమని ముందుగా, ఎదుటి పేజీలో ఇచ్చిన, అంగీకారపత్రం మాత్రం వెంటనే పంపించాలి.

2. గత మూడేళ్లలో శాశ్వత చందాదారులుగా నమోదు అయిన వారికి మాత్రమే 2018 'రచన ప్రత్యేక సంచికలు' అన్నీ పంపబడతాయి. ఆ మీదట, 2019 నుంచి, వారు కూడా అందరి లాగానే సొమ్ము పంపాల్సిఉంటుందని గమనించగలరు. మిగతా శాశ్వత చందాదారులకు ఉగాది సంచిక మాత్రమే లభ్యం!

3. ఇటీవల కొన్ని నెలలుగా చందాదారులకు చేస్తున్న మా విన్నపాలను మన్నించి చందాకాలపరిమితిని పొడిగించుకున్న వారికి ధన్యవాదాలు! అలా బకాయిలు లేని చందాదారుల కాలపరిమితి 350 సంచిక వరకూ ఉన్నవారందరికీ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307–350) పంపబడుతుంది. చందాదారులు కాకుండా షాపుల్లో పత్రికను కొని చదివేవారూ, బకాయిలున్నవారూ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307–350) కావాలనుకుంటే రు. 1,400/– వెంటనే పంపాల్సి ఉంటుంది.

బకాయిలు లేని విదేశీ చందాదారులు తమ ఇండియా చిరునామా, ఫోన్ నెంబరుతో సహా, తెలియజేస్తే 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' మాత్రం పంగలము.

4. సౌలభ్యం కోసం ప్రస్తుత సబ్‌కోడ్ నెంబర్లే అమలులో ఉండగలవు. ఉత్తరాలు రాసేటప్పుడు సబ్‌కోడ్ నెంబరు ఉదహరించడం తప్పనిసరి!

5. ఇలాంటి సరికొత్త ప్రణాళికను నిర్భీతిగా ప్రవేశపెట్టడానికి కారణాలు నాలుగు :

*ఒకటి : చందాదారులకు 'రచన' నుంచి ఎన్నడూ ఒక్క రూపాయి కూడా బకాయి ఉండకూడదన్నది!*

*రెండు : 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' విడుదల నాటికి 'రచన' బ్యాంక్ ఎకౌంట్‌లో మినిమమ్ బాలెన్స్ మాత్రమే ఉండాలన్నది!*

*మూడు : ఇప్పుడున్న జవసత్వాలు రేపటి దాకానో లేక మరో ఐదు పదేళ్ల దాకానో మరింతగా క్షీణించకుండా కాపాడుకోవాలనే స్వార్థం!*

*నాలుగు : 'రచన' చందాదారుల మీద మాకున్న అచంచల విశ్వాసం!!!*

'రచన' – రచనాభిమానుల మధ్య పాతికేళ్లకు పైగా కొనసాగిన పరస్పర అనుబంధం, నమ్మకం ఇక ముందు కూడా కొనసాగగలదనే మా విశ్వాసం!

– శాయి : సంపాదకుడు

**ఇండియా పోస్టు వారి లీలలు :**

గత రెండు నెలలుగా పోస్టాఫీసుల్లో అన్ని రకాల స్టాంపుల కరువు. విచారించగా స్టాంపులన్నింటినీ పెద్ద పోస్టాఫీసు వారు వాపసు తెప్పించుకున్నారట... మరలా ఎప్పుడు లభ్యమౌతాయో తెలియదట. ఆ కారణంగా అక్టోబరు 'రచన'ను విదేశీ చందా దారులకు ఎయిర్ మెయిల్‌లో పంపడం సాధ్యపడలేదు. మా దగ్గిర రిజర్వులో ఉన్న పది రూపాయల స్టాంపులు ఉపయో గించి సర్‌ఫేస్ మెయిల్ ద్వారా పంపడం జరిగింది. కవరు మీది భాగంలో మూడోవంతు వాటితో నిండిపోయింది.

ఆ విషయం అందరికీ ఇ–మెయిల్ ద్వారా తెలియజేస్తూ గతేడాది కరెన్సీని వెనక్కి రప్పించుకున్న విధంగా ఇప్పుడు పోస్టలు స్టాంపులను వెనక్కి తెప్పించుకోవడంలోని అంతరార్థం జిఎస్‌టి విధించబోవడం అని అనడం జరిగింది. స్థానికంగా 20 గ్రాములున్న కవరు స్పీడ్ పోస్ట్‌లో పంపడానికి రు. 15/– అయ్యేది. ఇప్పుడు మరో రు. 2–70 (20%) టాక్స్... వెరశి రు. 18/–. ఈ లెక్కన రోజుకి ఎన్ని వందల కోట్ల రు. 0–30 అప్పనంగా సామాన్య ప్రజలు ఇండియా పోస్టు వారికి కడుతు న్నారో ఒకసారి ఊహించి చూడండి. ఇందుకు భారత్ సంచార్ నిగమ్ వారి టెలిఫోన్ బిల్లులూ మినహాయింపు కావు.

బండీ మీద మిర్చీబజ్జీ లమ్మేవారు కూడా 20% వడ్డించే రోజులు దూరంలో లేవు. అందుకే సామాన్యుడు మూలిగే మనిషి అంటుండడం! అమిత సహనం, భరించడం అతని నైజం!

## 2018లో 'రచన' స్వాతంత్ర్యదినోత్సవం / దీపావళి ప్రత్యేక సంచిక పుస్తకాలు ముందుగా అందుకోండి... ఆ తర్వాతనే సొమ్ము పంపండి!

### అంగీకారపత్రం

తేదీ : - - 2017

సంపాదకుడు - 'రచన'
1-9-286/2/పి ; రాంనగర్ గుండు దగ్గిర
విద్యానగర్ ; హైదరాబాదు - 500 044

నవంబరు, 2017 'రచన'లో ప్రకటించిన సరికొత్త ప్రణాళిక ప్రకారం 2018లో "స్వాతంత్ర్యదినోత్సవం / 'రచన' దీపావళి ప్రత్యేక సంచిక"లు పంపగలరు.

"స్వాతంత్ర్యదినోత్సవం ప్రత్యేక సంచిక"తో పాటు విడుదలయ్యే *"అలనాటి బాపు బొమ్మలతో ఆనాటి ఆంధ్రపత్రిక ఆహ్లాదకర కథలు"* పుస్తకం కూడా కావాలి / అక్కర్లేదు.

నిర్దేశించబడిన వాటి ఖరీదును పుస్తకాలు అందగానే (లేదా) మీ సూచన అందగానే పంపగలనని ఇందుమూలముగా తెలియజేస్తున్నాను.

సంతకం :

**సబ్‌కోడ్ నెం. :**

పేరు మరియు పిన్ కోడ్‌తో సహా పూర్తి చిరునామా :

ఫోన్ నెం :

**గొప్ప కథకుల కథలలో పాఠకులు, విమర్శకులు మెచ్చేవి కొన్ని ఉంటాయి. తాను రాసిన ప్రతీ కథా కథకునికి ప్రీతిపాత్రమైనదే! కానిపక్షంలో నలుగురికీ అందు బాటులో ఉంచడుగాక ఉంచడు. అయినా ఒకానొక సమయంలో కథకునికి తాను రాసిన వాటిలో కొన్నింటి పట్ల మమకారం కొంచెం ఎక్కువ కావడం సహజం!**

కొన్ని నెలల క్రితం కాళీపట్నం రామారావు మాస్టారు హైద్రా బాద్ వచ్చి కలిసినప్పుడు తొలిసారిగా ఒక చిన్న కోరిక వెలిబు చ్చేరు - 'యజ్ఞం'తో బాటుగా మరికొన్ని కథలు కలిపి 'చరిత' సుబ్బయ్యగారు పుస్తకంగా వేసిపెట్టగలరేమో అడగాలని.

వారిద్దరూ ఆ రోజు కలవడం పడలేదు. అప్పటికి కొన్నేళ్లుగా 'కాళీపట్నం సాహిత్యావలోకనం' పుస్తకం కోసం అనేకానేక మంది రాసిన వ్యాసాలను సేకరిస్తూ వస్తున్నాను. ఆ సంకలనం వేయడానికి 'చరిత' సుబ్బయ్యగారు అప్పటికే పనులు మొదలె ట్టేరు. ఈ కథాసంపుటి కూడా ఆయనే వేయడానికి ముందు కొచ్చేరు.

అందుకు 'చరిత' సుబ్బయ్యగారికి హార్దిక అభినందనలు!

**సముద్రంలో కురిసే వానలో కొన్ని వర్షపు చినుకులే ముత్యాలుగా మారతాయి. కథాసముద్రం కూడా అందుకు మినహాయింపు కాదు.**

ముత్యాల్లాంటి కథలు రాసిన అగ్రగణ్య తెలుగు కథకుల్లో కాళీపట్నం రామారావు మాస్టారు ఒకరు.

నవంబరు 9వ తేదీన కాళీపట్నం రామారావుగారి 94వ జన్మదినం. ఆ సందర్భంగా *'యజ్ఞంతో పదేను'* (కథాసంపుటి), *'కాళీపట్నం సాహిత్యావలోకనం'* (వ్యాస సంకలనం) విడుదల కాబోతున్నాయి. ఈ రెండు పుస్తకాల లభ్యత వివరాలు 134 పేజీలో చూడగలరు.

*మాస్టారికి వినమ్రపూర్వక శుభాభివందనాలు!*

*మరలా శ్రీ విళంబినామ సంవత్సర 'రచన ఉగాది ప్రత్యేక సంచిక'లో కలుద్దాం!*

306



# మరొక్క ఏడాది! (బ్రహ్మరాత)

బీనాదేవి

*గోధూళి వేళ.*

అయితే హైదరాబాద్‌లో తద్దినం నాడు పిండం తినిపించ డానికి ఆవు దూడ కూడా ఉండదు.

ఇంత నాగరికత లేని రోజుల్లో కార్లు, బస్సులు వగైరాలేం లేవు.

రోడ్డు మీద తిరిగేవి ఆవుల మందలు, గేదెల మందలు, రెండెడ్ల బళ్ళు, అడపా తడపా సైకిళ్ళు.

తారు రోడ్లు, సిమెంట్లు రోడ్లు లేవు.

కేవలం మట్టి రోడ్లు.

పశువులు పొద్దున్నే మేతకి పోయి సాయంత్రం ఇంటికి వెళ్ళే వేళ.

వాటి డెక్కలు లేపిన ధూళి రోడ్డంతా కమ్ముకుంటుంది.

దాన్నే గోధూళి వేళ అంటారు.

ఇప్పుడు ఆవులూ లేవు. ధూళీ లేదు.

సరిగ్గా ఆ టైములో బంజారాహిల్స్‌లో రోడ్డు మీద ట్రాఫిక్ ఆగిపోతుంది.

అక్కడ సిగ్నల్స్ లేవు.

ట్రాఫిక్ పోలీసూ ఉండడు.

ఒకవేళ ఉన్నా ఏవీ చెయ్యలేడు.

ఏం?

ఆ టైములో సుమారు ఓ పాతిక, ముప్పై గేదెలు పగ లంతా తిన్నది నెమరు వేస్తూ, కబుర్లు చెప్పుకుంటూ, అతి నెమ్మదిగా, అతి దర్జాగా వెళ్తాయి.

ఏ లారీకి, బస్సుకి బెదరవు.

ప్రెసిడెంటు కారొచ్చినా లక్ష్యపెట్టవు.

స్కూటరు వాళ్ళు మాత్రం చినుకుల మధ్య సహదేవుడిలా, అతి చాకచక్యంగా వాటి మధ్య నుంచి వెళ్ళిపోతారు.

పాపం! గేదెలకి మనుషులకంటే కూడా మానవత్వం (గేదెత్వం అనాలా?) ఎక్కువే ఉంది.

అంచేత కొమ్ములు విసరవు.

– పశువులకి కొమ్ములు సహజంగానే ఉండును.

అవి వాటిని కేవలం ఆత్మరక్షణ కోసమే వాడును.

కొందరు మనుషులకి పైకి కనిపించని కొమ్ములు ఉండును.

వాళ్ళు పశువుల కంటే ప్రమాదమైన వాళ్ళు –

అవి అలా రోడ్డు మీద వెళ్తున్నప్పుడు వాటిని కాసే కుర్రా డెవడూ ఉండడు.

వాటికి రోడ్డు మేపులు, యారో మార్కులు అవసరం లేదు.

కేవలం పసి వల్లే వెళిపోతాయి.

పూర్వం పశువుల్ని మేపడానికి పశువుల కాపర్లు ఉండే వారు.

వాళ్లు ఒక గేదె మీద కూర్చుని పిల్లిగ్రంగ్ర ఊదుతూ వాట్లని తోలేవారు.

ఇప్పుడు ఎవడో ఒక చిన్న కుర్రాడు ఏమూలో ఉంటాడు.

గేదెలు కెన్ టేక్ కేర్ ఆఫ్ దెమ్‌సెల్వ్స్.

అదిగో ఆవేళ కూడా ట్రాఫిక్ జామ్ అయిపోయింది.

ఆ జామ్ మధ్యలో ఓ ఫియట్ కారు.

ఆ కార్లో ఉన్న మాధవరావుకి అరగంట క్రితమే గుండె నొప్పి వచ్చింది.

అదృష్టం!

కూతురు కళ్యాణి ఇంట్లోనే ఉంది.

వెంటనే తండ్రిని కార్లో వేసుకొని ఆస్పత్రికి బైల్దేరింది.

మాధవరావు భార్య భారతి అతని పక్కనే కూర్చుని తనకి తెలిసిన దేవుళ్ళందరికీ మొక్కుకుంటోంది.

మాధవరావుకి ఒళ్ళంతా చవఁట స్నానం చేసినట్టు పట్టే స్తోంది.

నోట్లోంచి నురగ వస్తోంది.

వెనక్కి తిరిగి చూసింది కళ్యాణి.

పరిస్థితి అర్థమైంది.

గుండె జారిపోయింది.

మరొక్క అయిదు నిమిషాలు.

ఈలోగా ఆస్పత్రి చేరగలిగితే తండ్రి బతికే అవకాశం ఉంది.

మరో నాలుగు నిమిషాలైంది.

మాధవరావు తల పక్కకి వాలిపోయింది.

భారతి చూడలేదు. గేదెల వేపే చూస్తోంది.

(ఎవరైనా సినిమా తీస్తే ఆ డైరెక్టర్‌కి ఓ చిన్న సజెషన్... ఆ గేదెల్లో మాంఛి నదరుగా ఉన్న ఓ గేదె మీద యమధర్మ రాజుని కేవలం ప్రేక్షకులకి మాత్రవేఁ చూపించాలి)

రోడ్డు పెద్దదే!

కారు చిన్నదే!

అయినా ఒక చక్రం పట్టే స్థలం లేదు.

వెనక సీట్లో ఉన్న తండ్రికి గుండె నొప్పితోను, డ్రైవింగు చేస్తున్న కూతురికి టెన్షన్‌తోను చవఁటలు పట్టేస్తున్నాయి.

వెంటనే ఆ అమ్మాయికి ఓ అయిడియా వచ్చింది.

రివర్సు చేసి మరో రూటులో వెళ్తే?

అద్దంలో వెనక్కి చూసింది.

తన కారు వెనక బస్సులు, కార్లు ఫర్లాంగు దూరంవరకు తోరణంలా ఉన్నాయి.

హారన్లు కొట్టినంత మాత్రాన గేదెలు కదలవు.

అయినా అందరూ హారన్లు కొడుతున్నారు.

## నెల నెలా ఓ కథకి వెయ్యిన్నూటపదహార్లు బహుమతి!

'రచన' (నవంబరు, 2017)లో ప్రచురింపబడిన *'మరొక్క ఏడాది! (బ్రహ్మరాత)'* (రచయిత్రి : బీనా దేవి) కథ ఈ బహుమతిని పొందిందని తెలియ జేయడానికి సంతోషిస్తున్నాము.

బహుమతి మొత్తం రచయిత్రికి చెక్కు ద్వారా పంపడమైనది. – *సం॥*

**బహుమతి ప్రదాత : కె. మురళి సుందర్ (బెర్హంపూర్)**

హారన్‌ల కోరస్‌లా ఉంది.

కోరస్ అయినా, డ్యూయెట్ అయినా గేదెలకి ఒకటే!

అవి స్పీడు పెంచలేదు. సరికదా అతి నిదానంగా నడుస్తు న్నాయి.

అప్పుడు ప్రత్యక్షమయ్యాడు గేదెల కుర్రాడు.

బీడీ వెలిగించుకొని, "హెయ్! హెయ్!" అని వాటిని ఓ పక్కకి తోలేడు.

అందరు డ్రైవర్లు అన్ని భాషల్లోను తిట్టడం ప్రారంభించేరు.

ఆ తిట్లన్నీ గేదెలకి ఎంతో వాడికీ అంతే!2

నెమ్మదిగా కారు పట్టేటంత చోటు దొరికింది. కళ్యాణి ప్లేన్ వేగంతో ఆస్పత్రి చేరింది. చలనం లేని తండ్రి తనే స్ట్రెచ్చర్ తెచ్చి ఎమర్జెన్సీలోకి తీసుకెళ్ళింది.

డాక్టర్లంతా పరిగెత్తారు.

కళ్యాణి, భారతి, వరండాలో బెంచీ మీద కూలబడ్డారు.

పావు గంటైంది.

అర గంటైంది.

ఒక డాక్టరు వచ్చేడు. కాని ఏం మాట్లాడలేదు.

"ఎలా ఉంది డాక్టర్?" అనగలిగింది కళ్యాణి.

"దేవుఁడి మీద నమ్మకం ఉంటే ప్రార్థించండి..." అని ఇంగ్లీషులో చెప్పి వెళ్లిపోయేడు.

అతను చెప్పటం ఎందుకూ?

భారతి చేస్తున్నది అదే!

అది షాక్ ముందు ప్రిపరేషను.

*(మిగతా భాగం పత్రికలో చదవండి))*

# 2018లో పురస్కార ప్రదాతలకు ముఖ్య విన్నపం!

1997 దీపావళి సంచిక నుంచీ నిర్వహింపబడుతోన్న ఈ శీర్షిక ఇచ్చిన స్ఫూర్తి రచనాభిమానులను ఎంతగా ఆకట్టుకున్నదంటే చాలామంది కోరికను సకాలంలో అమలు చేయడంలో అశక్తులమౌతూ వస్తున్నాము.

2017 దీపావళి నాటికి కథాపీఠం పురస్కారం పొందిన కథల సంఖ్య **305** అయింది.

2018 నుంచీ ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు ప్రత్యేక సంచికలను వెలువరించాలన్న నిర్ణయం తీసుకున్న దరిమిలా ఇప్పుడిస్తున్న పురస్కారం బహుమతి మొత్తాన్ని గణనీయంగా పెంచడానికి నిర్ణయించడమైంది. అందుకనుగుణంగా, కథకుల సహకారంతో, కథాపీఠం కథల స్థాయిని పెంచాలనేది కూడా మా ప్రగాఢ సంకల్పం!

ఇప్పటి వరకూ కొందరు రచనాభిమానులు ప్రతీ ఏడాదీ పురస్కారాలను నిర్ణీత నెలలో ఇస్తూ వస్తున్నారు. 2018 నుంచీ అమలు కానున్న కొత్త ప్రణాళిక ప్రకారం మూడు ప్రత్యేక సంచికలలో దేనిలో వారి వారి పురస్కారాలు ప్రచురింపబడాలనుకుంటున్నారో, ఒక అవగాహనకు వచ్చి, తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

2018లో కథాపీఠం శీర్షికకు ఎంపికైన ప్రతి కథకూ **రు. 3,500/–** చొప్పున పురస్కార బహుమతితో బాటుగా చిరుజ్ఞాపికను కూడా ఎప్పటిలా అందజేయడం జరుగుతుంది.

ప్రత్యేక సంచికల ఖరీదు చాలా ఎక్కువ కాబట్టి కథకులకు ఉచితప్రతి పంపడం మాకు సాధ్యం కాదు.

అందుకే పురస్కారప్రదాతల తరఫున ఉచితప్రతిని కథకులకు పంపాలని నిర్ణయించడమైంది.

ఆ కారణంగా, ఇకమీదట, పురస్కారప్రదాతలు తమ తరఫునగానీ, తమ వారి తరఫునగానీ కథకులకు కథాపీఠం పురస్కారం అందజేయడానికిగాను **రు. 5,000/–** పంపవలసి ఉంటుంది.

– సంపాదకుడు



# ఫేమిలీ ఆల్బం

మల్లాది వెంకట కృష్ణమూర్తి

## నాన్న

**ఐ యామ్ నాట్ ఎషేమ్‌డ్ టు సే దట్ నో మాన్ ఐ ఎవర్ మెట్ వజ్**
**మై ఫాదర్స్ ఈక్వల్ అండ్ ఐ నెవర్ లవ్‌డ్ ఎనీ అదర్ మాన్ యాజ్ సచ్!**

**- హెడీ లామర్**

**నా** జీవితంలో నేను దగ్గర్నించి చూసిన మేధావి మా నాన్న. ఆయనది అఖండమైన బుర్ర అని మా అమ్మ అంటూండేది. అనేక సందర్భాల్లో దాన్ని నేను గమనించాను.

ఓసారి చిక్కడపల్లిలో త్యాగరాయగాన సభలో మా బంధువుల పెళ్ళి జరుగుతోంది. మా నాన్నగారు దానికి హాజరయ్యారు. అతిథుల్లో ఒకరు వంట కుర్రాడిని కొట్టాడు. వాడు పోలీస్‌లకి రిపోర్ట్ చేస్తే యూనిఫాంలో ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చారు. వాళ్ళని చూడగానే బంధువులు వెంటనే ఆ అతిథిని బయటకి పంపించేసారు. వంటవాడు తనని కొట్టిన వార్ని చూపించలేకపోయాడు.

ఆ పెళ్ళికి హాజరైన వారిలో ఎక్కువ వయసు గల వారు మా నాన్నగారే. పోలీసులు ఆయన్ని అడిగారు, వంటవాడిని కొట్టిన వ్యక్తి ఎవరని. పెళ్ళి మండపంలో ఉన్న మా నాన్నగారు ఆ సంఘటనని చూడలేదు కాబట్టి 'చూడలేదు' అని చెప్పారు. అది అబద్ధమని ఊహించిన పోలీసులు 'మీ బంధువే కొడుతూంటే మీరు ఎందుకు చూడలేదు?' అని గద్దించారు.

వెంటనే మా నాన్నగారు బయటకి వచ్చి దీక్షగా ఆకాశంలోకి చూస్తూ చేత్తో చూపించసాగారు.

పోలీసులు కూడా తలలు పైకెత్తి చూసారు.

నిమిషంలో వారి చుట్టూ చేరిన అనేకమంది పైకి చూడ




సాగారు.

"ఏం చూస్తున్నారు?" – పోలీస్ మా నాన్నగార్ని అయోమయంగా అడిగాడు.

"పైకి చూసేప్పుడు పక్కన ఆ ఎర్ర చొక్కా వాడు సైకిల్‌ని తీసుకెళ్ళడం నువ్వు చూసావా? అది వాడిదేనా?" – మా నాన్నగారు కానిస్టేబుల్ని ప్రశ్నించారు.

"లేదు... పైన ఏం చూసారు?" – వాడు గద్దించాడు.

"అయ్యా! కళ్ళు ఒక వైపే చూస్తాయని మీకు అర్థమైందా? మీరు పైకి చూస్తూ సైకిల్ని ఎత్తుకెళ్ళడం చూడలేదు. నేను పెళ్ళిపెద్దగా వేరే పనిలో ఉండి, ఎవరో ఎవర్నో కొట్టడం చూడలేదు. ఎక్కడ ఆసక్తి ఉంటే కళ్ళు అటు వైపు చూస్తాయి"

వాళ్ళు మారు మాట్లాడకుండా వెళ్ళిపోయారు.

మా నాన్నగారికి ఎదుటి వాళ్ళు మాట్లాడే మాటల వెనక గల ప్రయోజనం పసికట్టడం వెన్నతో పెట్టిన విద్య. ఆయనకి డబ్బున్న వారు, మేధావులు అంటేనే ఇష్టం. బీదవాళ్ళని, మూర్ఖులని దూరంగా ఉంచేవారు.

విజయవాడలోని జమీందార్ చుండూరు వెంకటరెడ్డి (వీరే విజయవాడలో రెండు స్కూళ్ళని, ఓ కాలేజీని కట్టించారు) బైరాం షా (ఇండస్ట్రియలిస్ట్. ఈశ్వర్ మహల్ పక్కన పెద్ద స్థలంలో వీరు నివశించేవారు) కార్లకి డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్న మాగంటి సూర్యనారాయణ మొదలైన సంపన్నులు, పట్టాభి రామయ్య అనే ఇన్‌కంటెక్స్ కమీషనర్, మేధావి ఐన కోర్ట్ గుమాస్తా కూచిభట్ల నరసింహారావు విజయవాడలో మా నాన్నగారి మిత్రులు.

ఆయన హాస్యప్రియత్వం మా పెద్దక్క రాజ్యం మామ గారితో భోజనాల దగ్గర కనిపించేది.

'ఒసేయ్ శారదా! ఆయనకి వడ్డించకే... విస్తట్లో ఏమీ మిగలవు. చూసేవాళ్ళు ఏం వడ్డించలేదు అనుకుంటారు' అంటే ఆయన కూడా, 'గిన్నెల్లో ఏం దాస్తారు వదినగారు? నాకు వడ్డిస్తే కడుపులో దాచుకుంటాను' అనేవాళ్ళు.

ఇలా మా నాన్న సఖ్యతగా ఉన్నది ఆ ఒక్క వియ్యంకుడి తోనే. మిగిలిన ఎవరితో ఆ కలివిడితనం ఉండేది కాదు.

'నెహ్రూ మన దేశాన్ని నాశనం చేసేసాడు... ఇంకో పాతికేళ్ళు బ్రిటీష్ వాళ్ళుంటే బావుండేది. దేశం బాగుపడేది' అని మా నాన్నగారు చిన్నప్పుడు తరచూ చెప్తూండేవారు. అది ఇప్పుడు ఇంకా నిజం అనిపించేలా దేశం మారింది.

నాన్నని మేమంతా 'నువ్వు' అని సంబోధిస్తాము. కాని ఎవరికైనా చెప్పేప్పుడు మాత్రం 'వారు' అని గౌరవంగా చెప్తాం.

మా నాన్న పరమ పిసినారి. అందుకు కారణం పెద్ద కుటుంబం, నెలసరి ఆదాయం ఉండక పోవడం. కుటుంబ పోషణకి నెలనెలా ఆయన సంపాదిస్తే కాని గడిచేది కాదు. పైగా ఏడుగురు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేయాలి. నేను ఫోర్త్ ఫాం చదివేప్పుడు వేసవి శెలవలకి నన్ను మా నాన్న సికింద్రాబాద్‌కి తీసుకెళ్ళారు. రైల్లో అమ్మడానికి వచ్చిన పేడాని చూసి కొనిపెట్టమని అడిగితే 'ఒద్దు. అది పాలతో చెయ్యరు. పిండితో చేస్తారు. అరగదు' అని చెప్పడం గుర్తుంది. అక్కడ ఖర్చుకి పాకెట్ మనీ అడిగినా ఇవ్వలేదు. టైలర్‌కి జ్యోతిష్యం చెప్పి డబ్బు తీసుకోకుండా అక్కడ నాకో గోధుమ రంగు కాటన్ సూట్‌ని కుట్టించారు!

ఓ రోజు స్కూల్‌కి వేసుకెళ్తే అంతా బుడబుక్కలవాడు అని వెక్కిరించడంతో మళ్ళీ వేసుకెళ్ళలేదు. ఈ రోజుల్లో ఐతే అది వేసుకుని ఫొటో తీసుకునే వాడిని.

నాకు ఊహ తెలిసేప్పటికే మా నాన్నగారికి తెల్ల జుట్టు. ఆయన బట్టతల నాకు వచ్చింది కాని మా అన్నయ్యకి రాలేదు. మా నాన్నగారి నల్ల జుట్టు ఫొటోలు కొన్ని పాతవి ఉండేవి. ఆవు దగ్గర తీయించుకున్న ఫొటో, కిటికీ పక్కన

## ముక్తాయింపు

శ్రీ శాయిగారికి 'ఫేమిలీ ఆల్బం' శీర్షికని సూచించగానే, 'బావుంది. వేద్దాం' అని ప్రోత్సహించారు.

'ఇన్ని పేజీలు అని మీకు పరిమితి లేదు. ఎంత రాసినా వేస్తాను' అని హామీ కూడా ఇచ్చారు.

ఆయన ఔదార్యాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేనందుకు బాధగా ఉన్నా, కుటుంబానికే పరిమితమైన సబ్జెక్ట్ కాబట్టి ఎక్కువ టాపిక్స్ దొరకడం కష్టం కదా!

గతంలో 'జరిగిన కథ' పేరిట చెన్నై నించి వెలువడ్డ 'స్వప్న'; విజయవాడ నించి వెలువడ్డ 'చిత్ర' మాసపత్రికల్లో నా సాహితీ ఆటోబయోగ్రఫీ రాసాను.

'ఫేమిలీ ఆల్బం' నా వ్యక్తిగత జీవితాన్ని పరిమితంగా ఆవిష్కరించే వ్యాస సంపుటి.

నా ఆధ్యాత్మిక జీవిత వ్యాస సంపుటి కూడా రాసే ఉద్దేశం ఉంది.

దీన్ని ఎక్కడా రాజీ పడకుండా రాసాను.

కొందరు ఆస్వాదించారు. కొందరు నా వ్యక్తిత్వాన్ని నిరసించారు.

ఎలాంటి స్పందన వచ్చినా మరి నేను జీవించిన జీవితం అలాంటిది.

వెనక్కి వెళ్ళి సరిచేసుకునే అవకాశం ఎవరికీ ఉండదు కదా!

వీటిని ప్రచురించిన 'రచన' శాయిగారికి, నవ్వించే బొమ్మలు గీసిన బాలిగారికి, పాఠకులు అందరికీ కృతజ్ఞతలు.

– మల్లాది వెంకట కృష్ణమూర్తి

కూర్చున్న ఫొటోలు రెండు నాకు బాగా గుర్తు. నేను పుట్టిన ఏడాదికే మా అమ్మ కవలల్ని కనడంతో ముగ్గురం పసి కందులం ఉన్నాం కాబట్టి పాలకి మా నాన్నగారు ఓ మచ్చల ఆవుని కొన్నారు. ఓసారి అది బయట ఆరేసిన నా సిల్క్ చొక్కాని తినేసింది.

మా నాన్న ఎనిమిది మంది సంతానంలో ఆఖరి సంతానం. తన తల్లి నల్లగా ఉండేదని, చిన్నప్పుడు ఆవిడ తనని చూసి 'ఏరా దక్షిణామూర్తి' అని నవ్వితే జడుసుకునే వాడినని మా అమ్మతో ఓ సందర్భంలో చెప్పారు. పెద్దన్న మల్లాది వెంకట్రామయ్యగారు విశాఖపట్నంలో క్రిమినల్ లాయర్. ఆయన తరచు మా ఇంటికి వచ్చే వాళ్ళు. రాత్రుళ్ళు నాకు, మా చెల్లెళ్ళకి 'కాకి–పిచ్చుక' కథ చెప్పేవారు. నోట్లోంచి పళ్ళని తీసి చూపించి నవ్వించేవారు. మా నాన్నగారి రెండో అన్న మల్లాది రామ్మూర్తి గుంటూరులో ఛార్టర్డ్ ఎకౌంటెంట్. ఆయన నా చిన్నప్పుడు ఒకేసారి మా ఇంటికి వచ్చారు. వీరంతా పుట్టిపెరిగింది నేదునూరులో. అప్పట్లో హైద్రాబాద్ సంస్థానంలో నవాబుకి మా తాతగారు ఆస్థాన జ్యోతిష్యుడిగా ఉండేవారు. అబిడ్స్‌లో పోస్ట్ ఆఫీస్ వెనక ఓ పెద్ద ఇల్లు, స్వరాజ్య హోటల్ పక్కనే మరో ఇల్లు, ఓల్డ్ సిటీలో మండువా లోగిలి ఉండేవి. కొత్తగూడెంలో నవాబు ఇచ్చిన ఐదొందల ఎకరాలని లంబాడాలకి కౌలుకి ఇచ్చారు. ఆ ఐదొందల ఎకరాలని మాత్రం ముగ్గురు కొడుకుల పేర రాసారు. అవి వారి హయాంలోనే అన్యాక్రాంతం అయిపొయ్యాయి. మిగిలిన ఆస్థులన్నీ మా తాతగారు తన గర్ల్ ఫ్రెండ్ (ఇప్పటి భాషలో) పిల్లలకి రాసేసారు. వారి ఆధీనంలో ఉన్న వాటిని వారు అనుభవించారు. ఓసారి మా అన్నయ్య ఆ మూడు ఇళ్ళ వైపు వెళ్ళినప్పుడు 'మల్లాది బలరామ సిద్ధాంతి' అనే పాత నల్లరాయి పలకల్ని ఇంటి బయట చూపించాడు. మా నాన్నగారి పదిహేనో ఏట ఆయన విద్యార్థిగా ఉండగానే తండ్రి పోయారు. అన్నలు ఇద్దరూ కూడా ఆదుకోలేదు.

పెళ్ళిళ్ళయ్యాక మా అత్తలు పుల్లేటికుర్రు, వ్యాఘ్రేశ్వరం, తొండవరం, భట్నవిల్లిలలో ఉండేవారు. రెండో అన్న రామ్మూర్తి బాగా సంపాదించారు. పరమ పిసినారి కాబట్టి తన వైపు బంధువుల్ని దగ్గరకి రానిచ్చేవారు కారు. దాంతో మా నాన్న తూర్పు గోదావరి జిల్లాలోని ఓ అక్క ఇంటికి వెళ్ళారు. ఆవిడ మర్నాడు నూతి దగ్గరకి తీసుకెళ్ళి ఓ బేడ చేతిలో ఉంచి, 'ఇంకెప్పుడూ మా ఇంటికి రాక. మా వాళ్ళు ఊర్కోరు' అని చెప్పి పంపించేసింది. అలా రోడ్డు మీద పడ్డ మా నాన్నగారిని తండ్రి బలరామ సిద్ధాంతి నేర్పిన జ్యోతిష్యం ఆదుకుంది. నవాబుకి, తర్వాత మద్రాస్, కలకత్తా, బరోడా, అహ్మదాబాద్, బాంబేలకి వెళ్ళి జ్యోతిష్యుడిగా నిలదొక్కు

(మిగతా భాగం పత్రికలో చదవండి))

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| కథా సంపుటాలు – సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|
| 1. 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు ........... | రు. 40-00 | రు. 30-00 |
| 2. కథామహల్ – 2002 | 38 మంది రచయితలు ............ | రు. 116-00 | రు. 95-00 |
| 3. కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు ........... | రు. 150-00 | రు. 130-00 |
| 4. మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ ............... | రు. 40-00 | రు. 30-00 |
| 5. చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర............................ | రు. 150-00 | రు. 130-00 |
| 6. హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి ......................... | రు 100-00 | రు. 80-00 |
| 7. ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్.............................. | రు. 80-00 | రు. 70-00 |
| 8. కథావాహిని – 2003 | 32 మంది రచయితలు ............ | రు. 100-00 | రు. 80-00 |
| 9. తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ ............... | రు. 60-00 | రు. 50-00 |
| 10. శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర............................ | రు. 100-00 | రు. 80-00 |
| 11. కథావాహిని – 2004 | 34 మంది రచయితలు ............ | రు. 100-00 | రు. 80-00 |
| 14. కథావాహిని – 2005 | 30 మంది రచయితలు ............ | రు. 100-00 | రు. 80-00 |
| 12. 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు ............ | రు. 150-00 | రు. 130-00 |
| 13. 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు ............. | రు. 150-00 | రు. 130-00 |
| 14. కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి ......................... | రు. 100-00 | రు. 80-00 |
| 15. ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు .................. | రు. 80-00 | రు. 70-00 |
| 16. చంద్ర కార్టూన్లు | చంద్ర ............................... | రు. 120-00 | రు. 100-00 |
| 17. విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ ............................. | రు. 150-00 | రు. 130-00 |
| 18. వీరవిక్రమార్కము(అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు .................. | రు. 80-00 | రు. 70-00 |
| 19. కథావాహిని – 2007 | 26 మంది రచయితలు ............ | రు. 130-00 | రు. 110-00 |
| 20. కథావాహిని – 2008 | 24 మంది రచయితలు ............ | రు. 130-00 | రు. 110-00 |
| 21. అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి............ | రు. 150-00 | రు. 130-00 |
| 22. కథావాహిని – 2009 | 36 మంది రచయితలు ............ | రు. 150-00 | రు. 130-00 |
| 23. బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ ........................... | రు. 40-00 | రు. 30-00 |
| 24. మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ ........................... | రు. 150-00 | రు. 130-00 |
| 25. కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ ........................... | రు. 50-00 | రు. 40-00 |
| 26. తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ........... | రు. 80-00 | రు. 70-00 |
| 27. గిరీశం కార్టూన్లు | బాపు ................................ | రు. 80-00 | రు. 70-00 |
| 28. శృంగార శాఖాచంక్రమణం*(1/4 డెమిసైజు) (10 కాపీలు)* | ముళ్లపూడి వెంకట రమణ .......... | రు. 600-00 | రు. 500-00 |
| 29. ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు) (10 కాపీలు)* | శ్రీరమణ............................. | రు. 600-00 | రు. 500-00 |
| 30. డస్ట్‌బిన్ కార్టూన్లు *(1/4 డెమి సైజు)* | చంద్ర ............................... | రు. 150-00 | రు. 130-00 |
| 31. చంద్ర కార్టూన్లు | చంద్ర ............................... | రు. 120-00 | రు. 100-00 |
| 32. కథావాహిని – 2012 | 22 మంది రచయితలు ............ | రు. 150-00 | రు. 130-00 |
| 33. కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు.................. | రు. 150-00 | రు. 130-00 |
| 34. మన ప్రాచీన చరిత్ర – ఒక కొత్త చూపు | కవన శర్మ .......................... | రు. 70-00 | రు. 60-00 |
| 35. హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం ................ | రు. 180-00 | రు. 160-00 |
| 36. రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ .......................... | రు. 150-00 | రు. 130-00 |
| 37. అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం ................ | రు. 180-00 | రు. 160-00 |
| 38. కథావాహిని – 2013 | 23 మంది రచయితలు ............ | రు. 180-00 | రు. 160-00 |
| 39. శత్రుదేవోభవ | వసుంధర............................ | రు. 180-00 | రు. 160-00 |
| 40. బీనాదేవీయం | బీనాదేవి............................. | రు. 180-0 | రు. 160-00 |
| 41. డిటెక్టివ్ వెంకన్న కథలు | వసుంధర............................ | రు. 180-00 | రు. 160-00 |
| 42. డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు | వసుంధర............................ | రు. 200-00 | రు. 180-00 |
| 43. బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ .......................... | రు. 240-00 | రు. 220-00 |

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ. 17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. వి.పి.పి. పద్ధతి మనుగడలో లేదు.

*డిమాండ్ డ్రాఫ్ట్ 'ఎమ్/ఎస్. వాహిని బుక్స్' పేరిట*
*'హైదరాబాదు'లో చెల్లింపబడే విధంగా పంపాలి.*

వాహిని బుక్స్

# సాహితీ వైద్యం

నిర్వహణ - వసుంధర

# ముందుమాట

## అలా మొదలైంది....

**'నా**కు కూరొద్దు. అమ్మమ్మ పెట్టిన ఆవకాయే కావాలి' అంది మనవరాలు. అమ్మాయి చిరాగ్గా మొహం పెట్టి, 'అసలీ ఊరగాయలు ఎవరు కనిపెట్టారో కానీ, పిల్లలు అవి తప్ప ముట్టుకోరు. న్యూట్రిషన్ గురించి పట్టించుకోరు' అంది.

'చిన్నప్పుడు మీరూ ఇలాగే ఉండేవారు. మీ న్యూట్రిషన్ కేమైనా లోటొచ్చిందా?' అని అమ్మాయిని మందలించి, 'ఈ ఊరగాయలెలా వచ్చాయో తెలియదన్నావుగా – ఆ కథ చెబుతా విను' అన్నాను.

కథ అనగానే అమ్మాయితోపాటు మనవరాలూ చెవులు రిక్కించింది.....

✪ ✪ ✪

దేవయ్యది పాడిపంటలున్న ఉమ్మడి కుటుంబం. పదెకరాల పొలముంది. ఇద్దరు కొడుకులకూ, ఇద్దరు కూతుళ్లకూ పెళ్లిళ్లు చేశాడు. కోడళ్లూ, అల్లుళ్లూ దేవయ్యతోనే ఉంటున్నారు. అటు వ్యవసాయం పనులూ, ఇటు ఇంటిపనులూ అంతా కలిసి చేసుకుంటారు. వంటపని బాధ్యత దేవయ్య భార్య దేవిది. ఆమె వంటలో సిద్ధహస్తురాలు. వండినది అందరూ ఇష్టపడి తింటే ఆమెకు పట్టరాని సంతోషం కలుగుతుంది. లోకో భిన్నరుచిః కదా! ఇంట్లో ఎవరెవరికి ఏమేమిష్టమో ఆమెకి తెలుసు. వాళ్ల కోసం రోజూ కొత్త కొత్త వంటకాలు చేసేది. వండినవాటిలో ప్రతిరోజూ కూడా ప్రతి ఒక్కరికీ ఇష్టమైన పదార్థం ఒక్కటైనా ఉండేలా చూసుకునేదామె.

దేవి వంటలు బాగుంటాయని, చుట్టుపక్కల ఇల్లాళ్లలో కొందరు ఆమెనడిగి కొత్త వంటలు నేర్చుకునేవారు. పాత వంటలకు మెరుగులు దిద్దుకునేవారు. ఐనా తాము చేసిన వంటకాలు దేవి వంటకాలంత రుచిగా లేవని వాపోయి, 'వంటకం రుచి పదార్థాల్లో, పద్ధతిలో లేదు. అంతా హస్తవాసి కాబోలు' అన్నారు. దేవి అందుకు ఒప్పుకోక, 'వంట రుచికి హస్తవాసి కాదు... అంకితభావముండాలి. ఎవరికోసం వంట చేస్తున్నామో, వాళ్ల సంతోషమే మనకి ధ్యేయం కావాలి' అనేది.

ఎన్నడూ జీర్రున చీది ఎరుగని దేవికి ఒకసారి బాగా జ్వరం కాసింది. పది రోజులు మంచం దిగలేదు. ఇంట్లోవాళ్లు – మిగతా పనులు మానుకుని వంట బాధ్యత తీసుకున్నారు. ఎంత ప్రయత్నించినా వాళ్ల వంటకాలు రుచిగా లేవు. దేవిని సలహా అడిగి చేసినా ఆ రుచి రాలేదు. 'రుచి పదార్థాల్లోనూ, పద్ధతి లోనూ లేదు. అంతా హస్తవాసి' అన్నారు వాళ్లు. నొచ్చుకుంటారని – దేవి వాళ్లతోమాత్రం అంకితభావం ఊసెత్తలేదు.

జ్వరం తగ్గగానే తను మళ్లీ వంటపనులకు దిగింది. మిగతా వాళ్లు ఇతర పనుల్లో సద్దుకున్నారు.

ఇంట్లో మళ్లీ అంతా రుచికరమైన భోజనం చేస్తున్నారు.

క్రమంగా దేవయ్య పిల్లలకు పిల్లలు పుట్టుకొచ్చి కుటుంబం మరింత పెద్దదైంది. దేవికి వంటపని మరింత పెరిగింది. ఒక్కత్తీ చెయ్యలేక మిగతావాళ్లని సాయమడిగేది. 'మా చెయ్యి పడితే, వంటలకు రుచి పోతుంది' అని వాళ్లు తప్పించుకునేవారు.

కొన్నేళ్లకు దేవయ్యకు వయసు మీదపడి ఒంట్లో ఓపిక తగ్గింది. ఇంట్లోనే కూర్చునేవాడు. భార్య సాయమడిగితే, 'నా చెయ్యి పడితే, వంటలకు రుచి పోతుంది' అని పాత పాటే పాడేడు. మరి దేవికీ వయసు మీదపడి ఒంట్లో ఓపిక తగ్గుతోంది.

దేవి బాగా ఆలోచించింది. ఇంటిల్లపాదీ వంటకి తనమీద పూర్తిగా ఆధారపడిపోయారు. తనుండగా నేర్చుకోరు. తను లేకపోతే ఎలాగోఅలా కష్టపడి నేర్చుకుంటారు. అందుకని భర్తతో, 'వయసైపోతోంది. ఇక్కణ్ణించి ఏటా పుణ్యతీర్థాలు చూద్దాం. ముందీ ఏడు కాశీ యాత్ర' అంది.

ఆయనొప్పుకోగానే, పిల్లలకు చెప్పింది. ఆమె ఆంతర్యం తెలియని పిల్లలు అందుకు సంతోషంగా ఒప్పుకున్నారు.

దేవికి జాలేసింది. కాశీ వెళ్లి రావడానికి ఏడాది పట్టొచ్చు. ఈలోగా ఇంట్లో అంతా తిండికి ఇబ్బంది పడతారని ఆమె మనసులో బాధ. అందుకని వాళ్లకోసం ఏడాదిపాటు వచ్చేలా కొన్ని రుచికరమైన నిలవ పచ్చళ్లు చెయ్యాలనుకుంది. మిగతా వంటలు ఎలాగున్నా – ఆ నిలవ పచ్చళ్లు చక్కని ఆధరువులు కాగలవని ఆమె ఆశ. అలా ఆమె పదిహేను రోజులు కష్టపడి పది రకాల నిలవ పచ్చళ్లు చేసి పెద్ద పెద్ద జాడీల్లో నింపింది.

'తీర్థయాత్రలకు వెడుతున్నా నీకు వంట తప్పలేదు. ఈ పదిహేను రోజులూ నువ్వు పడ్డ కష్టం ఒక ఏడాది శ్రమకి దీటొస్తుంది' అని బాధపడ్డారు.

'మీరంతా సుఖించి తింటే కనుక – ఈ శ్రమ నాకో లెక్క లోది కాదు' అంది దేవి.

దేవి, దేవయ్య కాశీయాత్రకు వెళ్లొచ్చేసరికి – పిల్లలంతా ఉత్సాహంగా ఉన్నారు. ఆమె చేసిన నిలవ పచ్చళ్లు రోజు రోజుకీ

## చందాదారులకు ముఖ్యవిన్నపం!

జంటనగరాల్లోని కొందరు రచనాభిమానులు 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' పంపిణీ ప్రక్రియ మొదలు కాగానే తెలియజేస్తే తామే స్వయంగా వచ్చి తీసుకువెళ్తామని చెప్పారు.

అలా తీసుకువెళ్లే వెసులుబాటు ఉన్నవారు ఆ వివరం ఫోన్/ఇ-మెయిల్/ఉత్తరం ద్వారా చెబితే వారి పుస్తకాలను విడిగా ప్రక్కన పెట్టి జాగ్రత్త చేయగలము.

సెప్టెంబరు నెల నుంచీ మీరు అందుకునే 'రచన' కవరు మీది మీ చిరునామాతో పాటుగా సబ్‌కోడ్ నెం.తో పాటుగా మీ ఫోన్ నెం. కూడా ఉంటోంది. ఫోన్ నెం. లేకపోయినా (లేదా) తప్పుగా టైపు చేయబడి ఉన్నా (లేదా) మార్పు ఉన్నా వెంటనే మాకు తెలియజేయగలరు.

కవరు మీది మీ చిరునామా లేబిల్‌ని జాగ్రత్తగా కట్ చేసి, ఆధార్ కార్డ్‌తో పాటుగా భద్రపరచుకుంటే ముందు ముందు ఉపయోగకారిగా ఉంటుంది.

ఊరి మహా రుచిగా ఉన్నాయట. మిగతా వంటకాలెలా ఉన్నా, రోజూ తప్పని సరిగా అంతా ఏదో ఒక నిలవ పచ్చడితో భోం చేస్తున్నారుట.

దేవి చాలా సంతోషించింది. ఈసారి ఆమె రామేశ్వరం యాత్రకి వెడుతూ – మళ్లీ పదిహేను రోజులు శ్రమపడి నిలవ పచ్చళ్లు పెట్టింది. ఊరిన కొద్దీ బాగుంటున్నాయని – వాటికి *'ఊరగాయలు'* అని పేరెట్టింది.

క్రమంగా ఈ పద్ధతి చుట్టుపక్కలకి పాకింది. ప్రతి ఇంటా ఏడాదికి సరిపడా ఊరగాయలు పెట్టుకోవడం సంప్రదాయ మైంది....

✪ ✪ ✪

కథ ముగించి, *'అంకితభావంతో ఏ ఆలోచన చేసినా, అదో కొత్త సత్సంప్రదాయానికి దారి తీసే అవకాశముంది'* అన్నాను.

అంతలో 'రచన' పత్రికకు వీరాభిమాని ఐన నా స్నేహితురాలి నుంచి ఫోను – 'రచన ఇక మాసపత్రికగా కొనసాగదట. ఏడాదికి మూడు పుస్తకాలుగా వస్తుందిట....'

**– వసుంధర**

## టూకీగా...

**అ**క్టోబర్ (2017) 'రచన' : అట్టమీద బాపు రేఖల్లో – ఆనంద నర్తనం. 'ఒక ప్రయత్నంలో ఏ ఒకరు ఎప్పుడూ మిగతా వారికన్నా ముందే ఉంటారో' సూచించే సంపాదకీయం. కరుణాకర్ రేఖల్లో కిరణ్‌ప్రభ **ఉన్నట్టుండి!** 'కలియుగంలో క్రీస్తుశకం ఇరవయ్యొకటో శతాబ్దంలో కూడా సగర్వంగా మన గలిగి మసలుతున్న ఉడతాభక్తికి చిహ్నంగా ముగిసిన సీరియల్ **గగనానికి ఇలకూ బహుదూరం.** ఇథియోపియాలో మాన వత్వాన్ని సంతరించుకున్న ఓ మహేశ్‌తో అపూర్వంగా ముగిసిన మరో సీరియల్ **డింకనేష్.** జీవన సహచరిని ఒకే సమయంలో అసాధారణంగానూ, సాధారణంగానూ చూడగల అపూర్వ వాస్తవ దృక్పథంతో **ఫామిలీ ఆల్బమ్.**

కథల్లో : కదిలించే విషాదగాథకు, వాస్తవంలో అసాధ్యమని పొరబడే పరిష్కారంతో **ఆసరా** కె. మురళి సుందర్ (బెర్హాంపూర్) సత్కారానికి అర్హమైంది. నమ్మలేని అనుబంధంతో అపూర్వంగా నిర్వచించబడిన **ఇల్లు,** అసహాయతలో ఆసరా దొరకని మరో పార్వతిగా, దేవదాసుకి భిన్నమైన విషాదగాథతో **కృష్ణవేణి,** సేవాదృక్పథాన్ని స్వంత కుటుంబానికీ విస్తరింపజేసిన **దీపశిఖ** – కథాపీఠాధిష్ఠం. తక్కువ ఖర్చులో సాధించగలిగిన **బహుళ తారల బొమ్మలు,** సెక్యులరిస్టులం అనుకునేవాళ్లకి భిన్నంగా బ్లాక్ డేస్‌ని అర్థవంతంగా విశ్లేషించిన **మల్కికార్జున మల్లిక్ కాపుర్,** చదువూ నాగరికతా కలుషితం చేస్తున్న సంస్కారాన్ని కాపాడుతున్న **మానసగంగ,** అపూర్వశక్తుల్లో లేని బలం వ్యక్తిత్వంలో ఉంటుందని గ్రహించని **ఓ బానిస** – అలరించే విభిన్న కథలు.

సాహితీవైద్యంలో ప్రస్తావించే చాలా కథలకు లింక్సు డబ్ల్యు. డబ్ల్యు. డబ్ల్యు. వసుంధర. కామ్‌లో లభిస్తాయి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి))*

## 2018 శ్రీ విళంబినామ సంవత్సర
## ఉగాది / స్వాతంత్ర్యదినోత్సవం / దీపావళి
## ప్రత్యేక సంచికలలో ప్రచురింపబడే
## విశిష్ట కథలకు / ప్రత్యేక రచనలకు / పజిల్స్‌కు
## పారితోషిక పురస్కారాలను
## రచనాభిమానులు అందజేయడం గురించి....

'రచన'లో ప్రచురింపబడే కొన్ని సాధారణ కథలకు పురస్కారాలను
కొందరు రచనాభిమానులు అందజేస్తున్న సంగతి సర్వ విదితం!
సరికొత్త ప్రణాళికలో భాగంగా ఇకమీదట మరింత మెరుగైన
విశిష్ట స్థాయిగల కథలను మాత్రమే ప్రత్యేక సంచికలలో ప్రచురించాలన్నది మా సంకల్పం!

మంచి స్థాయి గల కథలకు దీటుగా
మెరుగైన పారితోషికం ఉండాలన్నది కూడా మా అభిమతం!
ప్రత్యేక సంచికలలో ప్రచురింపబడే ప్రతీ కథకూ రు. 3, 200/- చొప్పున
(కథకుని ఉచిత ప్రతి ఖరీదుతో కలిపి) పురస్కార పారితోషికం!

'కథాపీఠం' కథలకు పురస్కార ప్రదాతలున్నట్లుగానే
ప్రత్యేక సంచికలలో ప్రచురింపబడే ప్రతీ కథకూ/ప్రత్యేక రచనకూ/పజిల్‌కూ
సముచిత పురస్కార పారితోషికం ప్రదానం చేసేందుకు
రచనాభిమానులకు అవకాశం కల్పించాలనుకోవడం జరిగింది.

అలా పురస్కారాలను అందజేయాలనుకున్నవారు ఒక్కో కథా/ప్రత్యేక రచనా/పజిల్
పురస్కారానికీ రు. 4, 000/- చొప్పున పంపాల్సి ఉంటుంది.
పురస్కార ప్రదాతలకు ప్రత్యేక సంచిక ఉచిత ప్రతి పంపగలము.

పురస్కార ప్రదాతలు తగినంత మంది ముందుకు రాని పక్షంలో
రు.1, 116/- (ఉచిత ప్రతి ఖరీదుతో కలిపి) మాత్రమే పంపగలము.




ఈ శీర్షికన ప్రచురింపబడే కథలకు రు. 3,500/- నగదు
పురస్కారంతో పాటుగా ఎప్పటిలా చిరు జ్ఞాపిక! కథారచయితకు
పురస్కార ప్రదాత తరఫున సంబంధిత ప్రత్యేక సంచిక ఉచితం!
పురస్కార ప్రదాతలు పంపాల్సిన సొమ్ము : రు. 5,000/-

- సంపాదకుడు

# న్యాయవాది
# కాళీపట్నం రామారావు

**ఓ అజ్ఞాత అభిమాని**

**నే**ను కాళీపట్నం రామారావుగారి కథను మొట్టమొదటగా నా అరవై రెండవ యేట చదవడం సంభవించింది.

1948లో పొట్ట చేత్తో పట్టుకుని (చెడి) చెన్నపట్టణం చేరడం, అప్పటి నుంచీ 1987వ సంవత్సరం దాకా బ్రాందీ గ్లాసులో పడ్డ మంచు ముక్కలాగా మునగలేక తేలలేక చుట్టూతా ఉన్న ఘాటుకు తట్టుకుంటూ జీవితపోరాటాన్ని సాగించడమే సరిపోయింది.

సాహిత్యపు పొలిమేరల్లోకి పొయ్యే అదృష్టం మళ్ళీ 1988లో కలిగింది.

ముందుగా కా.రా.గారి "అభిమానాలు" చదివాను.

కొద్దిరోజుల తేడాతో "రాగమయి" చదివాను.

ఆ రెండు కథలు చదవగానే నాకు కలిగిన మొదటి అభిప్రాయం – 'శ్రీరామారావుగారు రచనా వ్యాసంగంతో పాటు న్యాయవాద వృత్తిని కూడా చేపట్టి ఉంటే ఇప్పుడార్జించిన పేరు ప్రఖ్యాతులకెన్నో రెట్లు డబ్బు కూడా సంపాదించుకుని ఉండేవారు' అనిపించింది.

అలాంటి భావాన్ని నాకు కలిగించిన కారణాన్ని ఎత్తి చూపడం నా ధర్మం అనుకుంటాను.

సామాన్యంగా ఏ న్యాయవాదైనా తాను సమర్థించవలసిన వాది తరఫు వాదాన్నిగాని, ప్రతివాది తరఫు వాదాన్నిగాని (ఒక కోణం నుంచే) తయారై వాదించి తన పార్టీకి న్యాయాన్ని (అన్యాయాన్ని) చేకూర్చేలా చెయ్యడంలో సిద్ధహస్తులవడం లోకసామాన్యం.




'అభిమానాలు' చదివినప్పుడు శ్రీరామారావుగారిలో నాకు కనబడ్డ ప్రత్యేకత :

వారు ఎవరి వాదాన్ని ప్రతిపాదిస్తూ ఉంటే అదే సబబనీ, వారి పక్కనే న్యాయం ఉందనీ అనిపించడం. ఈ 'అభిమానాలు' మధ్యతరగతి (నియోగి) బ్రాహ్మణ కుటుంబాల నేపథ్యంతో 'చలపతి' అనే చిన్నారి బాలుడి చుట్టూతా అల్లబడిన ఊహాలత. చాలామంది గొప్ప రచయితల సృష్టికి మల్లేనే శ్రీరామారావుగారి రచనలు కూడా యదార్థపు పాదు నుండి పెరిగిన ఊహాలతలే ...! చలపతి, చలపతి తండ్రి, తల్లి, చిన్నాన్న, చిన్నమ్మ మొదలైన పాత్రల మనసులు, మనస్తత్వాలు యదార్థాలు... అంటే, మనకి నిత్యజీవితంలో అడుగడుగుకీ తారసపడే నిత్యసత్యాలు. ఆ పాత్రల కలయికల వల్ల, ఘర్షణల వల్ల ఏర్పడే సంఘటనలు, ఊహలు కనకనే మొత్తం రచన గురించి చెప్పుకునేటప్పుడు యదార్థపు పాదు నుండి పెరిగిన ఊహాలత అనడం, అనుకోవడం సమంజసమేమో!

ఆది నుండి అంత్యం వరకూ నిశ్శబ్దంగా ప్రవహించే రసఝరిలా సాగిన 'అభిమానాలు' కథనం సాంప్రదాయాన్ననుసరించి నాయకీ నాయకుల (రాఘవి, భాస్కరం) పాత్రల పరిచయంతో పాటు సమస్య, 'చలపతి'ని కూడా పరిచయం చేయడంతో ప్రారంభమవుతుంది. సంఘటన తర్వాత సంఘటనగా మీకు భాస్కరం, చలపతి, లక్ష్మమ్మ, పద్మనాభంగార్ల స్వరూప స్వభావాలను కుంచె తరువాత కుంచెగా మీ మనోఫలకం మీద చిత్రిస్తాయి. ఈ సంఘటనాత్మక చిత్రీకరణలోని ప్రత్యేకత పద్మ నాభంగారు భార్య నుద్దేశించి, "ఏమిటీ... వదినా, మరిదీ తీరుబడిగా కూర్చుని ఏడ్చారట" అనే దాకా భాస్కరం వాదనయే లక్ష్మమ్మగారి పాత్రతో పాటు (మీ) పఠితల మనస్సును కూడా ఆక్రమించి సంపూర్ణ సానుభూతి

భాస్కరం పాత్ర పైనే నిలిచేట్లు చేస్తుంది. ఇక్కడ మరో చిన్న ప్రత్యేకత నాకు స్ఫురించింది. అదే... లక్ష్మమ్మగారి పాత్రలోని అమాయకత్వం. ఆ అమాయకత్వం ఎంత నిర్మలమైనదంటే, స్ఫటికంగా తన మీద పడ్డ ప్రతి కిరణానికి అనుకూలంగా ప్రకాశింపగలిగినంత స్వచ్ఛత.

భాస్కరం వదినగారితో చెప్పుకోవలసిందంతా చెప్పుకొని, అన్నగారు తన బదులు చలపతిని శిక్షలు పెడుతున్నారనే అభిప్రాయాన్ని వెలిబుచ్చి వెళ్లిపోతాడు.

ఆ తరువాత ప్రారంభం అవుతుంది ప్రతి నాయకుడి (పద్మనాభంగారి) అభియోగం, తమ్ముడి మీద. ఇక్కడ గమనించదగ్గ విషయం పద్మనాభంగారి ప్రతివాదన అంతా వాచ్యరూపంలో, అంటే జరిగిన సంగతులను ఉల్లేఖించడం ద్వారా మాత్రమే, ప్రారంభించబడుతుంది. ఆ వాదన చివరలో లక్ష్మమ్మగారి పాత్రతో పాటు మీ (పఠితల) మనస్సులు కూడా పద్మనాభంగారి ఆలోచనా సరళి చాలా సబబైనదని, తమ్ముడు (భాస్కరం) పెళ్లి చేసుకుని పెద్దవాడైపోయి అన్నగారిని, ఆయన ఆప్యాయతను అనాదరం చేస్తున్నాడనే అభిప్రాయం కలిగిస్తాయి. *'నువ్వులూ, నూనే ఎప్పుడూ ఒకటే!... ఎటొచ్చీ వేరయ్యేది తెలివికలవాడే'* నన్న సామెతగా, తమ్ముడు మారినా, ఆ మార్పుకు కొత్తగా వచ్చిన కోడలు (రాఘవి) పరోక్షంగా కారణమన్నట్లు సూచిస్తారు పద్మనాభంగారు.

ఈ స్థితిలో చలపతి శివరాత్రికని ఇంటికి రావడం, తండ్రి చేత చావుదెబ్బలు తిని, వచ్చిన నాడే తిరుగుటపాలో ప్రయాణమై శ్రీకాకుళం వెళ్లిపోవడం జరుగుతుంది.

నాకు కావల్సిందింతవరకే... అంటే మిగతా కథనంలో ప్రత్యేకత లేదని కాదు. నేను చదువరుల దృష్టికి తేవాలనుకున్నది శ్రీరామారావుగారిలోని న్యాయవాద వృత్తిపరమైన ఆలోచనా పటిమ... భాస్కరం పాత్రను అనుసరిస్తున్నప్పుడు అతని ఆలోచనా సరళి ఎంతటి న్యాయమైనదిగా భావిస్తామో అలాగే పద్మనాభంగారి పాత్రను తెలుసుకుంటున్నంతసేపూ ఆయన అభిప్రాయాలే సరియైనవేమో (చివరికి చలపతిని కొట్టడం కూడా) ననిపిస్తుంది. ఇక్కడ నుండి కథ వాలుకు పోయే డింగీలాగా సుఖాంతం వైపు పయనిస్తుంది, ఒకటి రెండు కుదుపులతో.

మరొక చిన్న విషయం మనవి చేసి 'అభిమానాలను' ప్రస్తుతానికి సరిపుచ్చుతాను. పైకి భాస్కరం, పద్మనాభంగార్ల (చలపతి) అభిమానాలు కథకు ఆయువుపట్లలా అనిపించినా, మీ మనస్సులను మీకు తెలీకుండా ఆకట్టుకున్నదీ,




అక్కడక్కడా మీ కళ్లు చెమ్మగిలేలా చేసిందీ – నా దృష్టిలో – లక్ష్మమ్మగారి అమాయకత్వం, రాఘవిలోని ఆప్యాయత, అనురాగాలే!

కథ చివరిలో శ్రీరామారావుగారు అన్ని కథల్లోకి మల్లేనే, తమ బాణీలో తమ సంతకం చేసేరు. పద్మనాభంగారి మాటలలో – "వీడిలా బిర్ర బిగిసినందుకు తమాషా చేసి ఉండేవాడిని. అయితే పరిస్థితులు అంగీకరించకుండా ఉన్నాయి. లేకపోతే వాడన్నట్లు చలపతిని ఒక్కడినే పంపితే వాడికి ఇంకొక్క చక్కని పాఠమై ఉండేది"

ఈ కథకి మాత్రం రామారావుగారు చామంతి పసుపు రంగు సిరాలో ముంచి సంతకం చేసేరు.

ఒక్కొక్క కథకు ఒక్కొక్క సిరాతో, ఇంద్రధనుస్సులోని అన్ని రంగుల సిరాలూ వాడి, సంతకాలు చేశారు శ్రీ రామారావుగారు.

*'రాగమయి'* చదివిన తరువాత శ్రీరామారావుగారి పూర్తి కథల సంకలనాన్ని సంపాదించి చదివేను. అప్పుడు తెలిసింది *'యజ్ఞం'* గురించి లేచిన దుమారం – మిగతా కథల కథనం

# 'కౌముది - రచన'
# కథల పోటీ(2017)లో
# బహుమతి పొందిన కథల ప్రచురణ గురించి...

- బహుమతి పొందిన కథలు 2018లో వెలువడబోయే 'రచన ప్రత్యేక సంచిక'లలో ప్రచురింపబడుతాయి.
- సాధారణ ప్రచురణకు అంగీకరింపబడిన కథల్లో, మరో రెండు వడపోతల తర్వాత సరిపోతా యనుకున్న కథలను, వీలునుబట్టి, 'రచన ప్రత్యేక సంచిక'లలో ప్రచురింపబడుతాయి. ఇవన్నీ కథల పోటీలో పోటీ పడిన కథలు కాబట్టి ప్రత్యేకించి ఎలాంటి నగదు పురస్కారమూ ఉండదు.
- 'రచన ప్రత్యేక సంచిక'ల ధర చాలా ఎక్కువ కావటాన ఉచిత ప్రతులు పంపడం సాధ్యం కాదు.
- కథ ప్రచురింపబడే 'రచన ప్రత్యేక సంచిక' వివరం, ధర ముందుగా తెలియజేయబడుతుంది.
- ఆయా కథా రచయితలు తమ కథ ప్రచురింపబడిన 'రచన ప్రత్యేక సంచిక' పుస్తకం కావా లనుకుంటే నిర్దేశించిన ధర, తప్పనిసరిగా, ముందుగా పంపాల్సి ఉంటుంది.
- ఈ పద్ధతి అంగీకారం కాకపోయినా, తమ కథ 'రచన'లో ప్రచురింపబడకూడదనుకున్నా ఆ విషయం వెంటనే తెలియజేయగలరు.

- సంపాదకుడు

లోని రామారావుగారి ఉపజ్ఞావైశిష్ట్యం వాటి గురించి చెప్పడానికి ముందు 'రాగమయి' 'ఉమ' గురించి చెప్పకుండా ఉండలేకపోతున్నాను.

రామారావుగారి కలం కన్న బిడ్డలందరిలోనూ, సర్వ లక్షణ లక్షిత 'ఉమ' – అలా అంటే సాహిత్యానికి మాత్రమే పరిమితమైన పాత్ర అనుకోకండి. 'అభిమానాల' రాఘవి ముగ్ధమోహన సుందరి అయితే, 'రాగమయి' ఉమ గలగల పారే చైతన్యస్రవంతి. ఆ పాత్ర నుండి పారే స్వరమాధురి ఒక్కో సందర్భంలో ఒక్కొక్క శృతికి పరిమితమై పాఠకుల మనసులను రకరకాలుగా రాగరంజితం చేస్తుంది. ఆ పాత్ర చిత్రణలో రామారావుగారు కనబరచిన ఉపజ్ఞ, అవలంభించిన విధానమూ, అనితర సాధ్యాలేకాక ఒక విధంగా అపూర్వ మనే చెప్పుకోవాలి. పూర్వ రచయితలలో కూడా బాపిరాజు గారి 'నారాయణరావు'లోనూ 'తుఫాన్'లోనూ కల్పించిన పాత్రలలో మాత్రమే ఇంతటి ఆకర్షణ చూడగలమేమో!

భౌతికంగా ఉమ తెలుపో నలుపో, పొడుగో పొట్టో, అందగత్తో కాదో చెప్పకుండానే శ్రీరామారావుగారు ఉమను మీరు మరచిపోలేనంత మనోజ్ఞంగా చిత్రీకరించారు.

నా మటుకు నేను మనసు బాగాలేక పోతే 'రాగమయి' చదువుతాను. మనసు తేలిక పడుతుంది.

మనసు ఉల్లాసంగా ఉంటే 'రాగమయి' చదువుతాను. ఉమ పాత్రలో కొత్త కొత్త ప్రత్యేకలు గోచరిస్తాయి.

మాధవరాయశర్మగారన్నట్టు (రాగమయి) రచన యొక్క రసోద్రేక కల్పనాశక్తి యొక్క తాత్కాలికతయే రచన యొక్క శాశ్వతత్వానికి కారణం... ఉమ పాత్రలోని ప్రత్యేకత ఆమె క్రియాశీలకమైన ఆవేశం... జానకి సమస్య ఏమిటో పాత్రలతో పాటు పాఠకులకూ చెప్పకుండా, రచయిత, కథను ఉమ చుట్టూతా అల్లుకుపొయ్యేరు. జానకి పుట్టింటి కొచ్చిన కొద్ది రోజులు ఎంతమంది ఎన్ని రకాలుగా ప్రయత్నించినా, బయటపడని సమస్య. డాబా మీద (వెన్నెల్లో) మంచులో, చాప మీద పడుకుని, మరదల్ని ఆప్యాయతతో హత్తుకున్న హృదయానికి మాత్రం స్పందనప్రాయంగా స్ఫురించింది, మొత్తానికో సమస్య ఉందని.

ఏమీ లేదనిపిస్తూనే మీ మనసులను మెత్తబరిచి మీ కళ్లలో చెమ్మలూరేలా చెయ్యడమే శ్రీ రామారావుగారి ప్రత్యేకతే మోననిపిస్తుంది, పై సన్నివేశాన్ని చదివేటప్పుడు... ఉమ తనకు తాను ప్రశ్నించుకున్నట్లు – తనకు బుద్ధి తెలిసిన తర్వాత తను పోట్లాడకుండా వదిలిందెవర్ని అని? కానీ, ఆ ఆక్రోశం, ఆవేశం ధర్మబద్ధమై, స్వార్థరహితమై స్వజన సుఖ శాంతులనుద్దేశింపబడినదవటంచేత ఆమె కుపకారాలే జరుగుతూ వచ్చాయి కానీ, అపకారం జరగలేదు. జానకి సమస్యను (పరిష్కరించే) తెలుసుకునే పని మీద పుట్టింటి మజిలీ

## ఈ అపురూప వ్యాసం లిఖించిన ఆ అజ్ఞాత అభిమాని ఎవరు... ???

'కథానిలయం' త్రవ్వకాలలోంచి బయట పడిన ఈ విలక్షణ వ్యాస రచయిత ఎవరో, ఎక్కడివారో ఎంత గాలించినా తెలిసిరాలేదు. 'కథానిలయం' ట్రస్టీలు కాళీపట్నపు సుబ్బారావు, వివిన మూర్తి గారలు ఎంత ప్రయత్నించినా ఈ రచన ఆనుపానులు కనిపెట్టడంలో సఫలీకృతులు కాలేకపొయ్యేరు. మూడు నెలల క్రితం ఇది చదివిన పిమ్మట 'పిన్తల్లి' అనే విలక్షణ పదప్రయోగం ఆధారంగానో, లేదా మాస్టారు అందుకున్న వేల ఉత్తరాలనో జల్లెడ పడితే ఏమన్నా ఉపయోగం ఉంటుందేమోనని ఉచిత సలహా ఇవ్వడం జరిగింది. ఆ ప్రయత్నమూ ఫలించలేదు.
అందుకే ఈ 'కారాభిమానిగారు' ఈ వ్యాసం చూడడం సంభవిస్తే స్పందించవలసిందిగా కోరుతున్నాము. వారిని తెలిసిన వారికి కూడా ఈ విన్నపం వర్తిస్తుంది.

- సంపాదకుడు

ముగించుకుని పిన్తల్లిగారి ఊరు చేరిన ఉమ ప్రవర్తన, మానసికంగా ఎంతో ఎదిగిన సంస్కారవతి వివేచనాన్ని ఎలా నియోగిస్తుంది అనటానికి మచ్చుతునక. పిన్తల్లిని, కోడల్ని తోడితెచ్చే నిమిత్తం పంపుతూ బండి వెనక నడుస్తూ, పిన్తల్లి అడిగిన, "నన్నబద్ధం చెప్పమంటావా?" అన్న ప్రశ్నకు ఉమ చెప్పిన సమాధానం – "నిజం చెప్పొద్దన్నాను" అని ముసిముసిగా నవ్వుతుంది.

ఎంతటి చతురత! ఎంతటి క్రియాశీలక స్వభావం! ఎంతటి దూరాలోచన! ఎంతటి నిశితత్వం!

అబద్ధం చెప్పడానికీ, నిజం చెప్పకపోవడానికీ మధ్యనున్న సరిహద్దు గీత ఎంత సూక్ష్మమో, అంత స్థూలం కూడాను.

దానిని గ్రహించగలిగిన విదుషీమణి ఉమ!

అసలు భార్యాభర్తల మధ్య ఉత్పన్నమైన సమస్య ఏమిటి అనేది మొత్తం కథలో ఎక్కడా, ఏ పాత్రా మనకి చెప్పదు. తమకు తెలిసినట్లుగానూ ప్రవర్తించదు. కానీ, పరిష్కారం మాత్రం నాటకీయంగా ఉమ పాత్ర వల్లనే జరుగుతుంది. కథలో ఉత్కంఠ ఎంత క్రమంగా, అంచెలవారీగా సృష్టించబడిందో, అంత హఠాత్తుగానూ వాతావరణంలో వేడి తగ్గి చల్లందనాలు కమ్ముకుంటాయ్. చిన్నపిల్ల తెలిసీ తెలియనట్లన్నా, 'తెల్లవారు ఝామున వాన కురిసిందక్కా' అన్న మాట మీద స్నానంచేసి లోనికి పోతున్న జానకి, తుడుచుకున్న ముఖాన్ని కొంగుతో అద్దుకుంటూ వదినగార్ని(చూపర్ని) తప్పుకుంటూ లోనికి వెళ్లిపోతుంది.

ఆ ఒక్క చూపులో తాను వచ్చిన పని పూర్తయిందని ఉమ ప్రౌఢ మనస్సు హెచ్చరించింది.

వెంటనే పిన్తల్లితో ప్రయాణం సంగతి చెప్పింది.

తను చెప్పుల్లో కాళ్లు పెడుతూ తన ప్రశ్నకి నిజంగా తెలీక తెలీదని చెప్పిన జానకిని, "నీ కంటే కృతఘ్నురాలీ లోకంలో ఉండదు" అంటూ అవతలకి పోతుంది ఉమ.

అది కథకు లేత గులాబీ రంగు సిరాలో కలాన్ని ముంచి రామారావుగారు పెట్టిన సంతకం. నాకు సాహిత్యంలో పరిచయమై కొన్ని సంవత్సరాలుగా నేను మర్చిపోలేని పాత్రలలో

*(మిగతా భాగం పత్రికలో చదవండి))*



## ముఖ్య ప్రకటన!... చందాకాలపరిమితిని పొడిగించుకోని వారి కోసం...!!!

**కొ**త్త ప్రణాళిక అమలు కోసం, కొందరు చందాదారులను కేవలం రు.450/- మాత్రమే పంపమని కోరడం జరిగింది. చాలామంది స్పందించినా, ఈ క్రింది వారు మిన్నకుండి పోయేరు. వారందరికీ 306 సంచిక వరకూ పంపబడింది. ఆ మీదట, మా దగ్గిర ఉన్న, వారి తాలూకా చందాలోని మిగులు సొమ్మును, క్రింద ఇచ్చిన వివరాల ప్రకారం, చెక్కు రూపేణా, 26-11-2017న, వాపసు చేయడం జరుగుతుంది.

వీరిలో ఎవరైనా 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' కావాలనుకుంటే రు.1,400/- (మా వద్ద ఉన్న సొమ్మును మినహాయించుకుని) వెంటనే (ఖచ్చితంగా 17-11-2017లోపుగా) పంపాల్సి ఉంటుంది. – సంపాదకుడు

0900 : పి. నాగేశ్వరరావు (హైదరాబాద్) అప్టు : 310
310 – 306 = 4 :: రు.116-00

1288 : సి. పూర్ణచంద్రరావు (హైదరాబాద్) అప్టు : 312
312 – 306 = 6 :: రు.174-00

1379 : ఎ. శ్రీనివాసరావు (విశాఖ) అప్టు : 308
308 – 306 = 2 :: రు.58-00

1641 : అవ్వా విజయలక్ష్మి (మచిలీపట్నం) అప్టు : 313
313 – 306 = 7 :: రు.203-00

1755 : జి.ఆర్.ఎల్. నారాయణ (విశాఖ) అప్టు : 308
308 – 306 = 2 :: రు.58-00

1891 : నాయుని కృష్ణమూర్తి (చౌడేపల్లి) అప్టు : 309
309 – 306 = 3 :: రు.87-00

1951 : కె.వి.వి.ఎల్. అన్నపూర్ణ (హై'బాద్) అప్టు : 308
308 – 306 = 2 :: రు.58-00

2216 : కె. బాలకృష్ణ (హైదరాబాద్) అప్టు : 312
312 – 306 = 6 :: రు.174-00

2354 : ఆర్.ఎ. శాస్త్రి (హైదరాబాద్) అప్టు : 309
309 – 306 = 3 :: రు.87-00

2592 : ఎ.వి. సుబ్బారావు (హైదరాబాద్) అప్టు : 311
311 – 306 = 5 :: రు.145-00

2606 : వారణాసి నాగలక్ష్మి (హైదరాబాద్) అప్టు : 312
312 – 306 = 6 :: రు.174-00

2662 : యు.పి. శాస్త్రి (విజయవాడ) అప్టు : 312
312 – 306 = 6 :: రు.174-00

2818 : ఎల్. ప్రేమసాగర్ (విశాఖ) అప్టు : 310
310 – 306 = 4 :: రు.116-00

2865 : కె.వి.ఆర్.రావు/రాజ్యశ్రీ (హై'బాద్) అప్టు : 317
317 – 306 = 11 :: రు.319-00

2883 : వి. ప్రసూన (ఖాజీపేట్) అప్టు : 317
317 – 306 = 11 :: రు.319

2933 : జె. సమతా శ్రీకాంత్ (బెంగుళూరు) అప్టు : 312
312 – 306 = 6 :: రు.174-00

2961 : జి. శోభారాణి (బెంగుళూరు) అప్టు : 316
316 – 306 = 10 :: రు.290-00

3020 : ఆర్. హైమవతి (హైదరాబాద్) అప్టు : 314
314 – 306 = 8 :: రు.232-00

3021 : అనపర్తి పద్మావతి (బొబ్బిలి) అప్టు :
308 – 306 = 2 :: రు.58-00

3057 : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి(వి) అప్టు:312
312 – 306 = 6 :: రు.174-00

3076 : వై. రాజ్యలక్ష్మి (హైదరాబాద్) అప్టు : 316
316 – 306 = 10 :: రు.290-00

3087 : ఎస్. విమల (హైదరాబాద్) అప్టు : 313
313 – 306 = 7 :: రు.203-00

3189 : జి.హెచ్.వి. ప్రసాద్ (నెల్లూరు) అప్టు : 310
310 – 306 = 4 :: రు.116-00

3195 : కె. శివరామప్రసాద్ (హై'బాద్) అప్టు : 310
310 – 306 = 4 :: రు.116-00

3212 : కె.వి.ఎల్. నరసింహారావు (హై'బాద్) అప్టు : 313
313– 306 = 7 :: రు.203-00

3215 : పి. భాగ్యలక్ష్మి (గూడూరు) అప్టు : 311
311 – 306 = 5 :: రు.145-00

3231 : వి.ఎస్. మూర్తి (భీమవరం) అప్టు : 314
314 – 306 = 8 :: రు.232-00

3301 : ఐ.ఎస్.ఎస్.హెచ్. ప్రసాద్ (న్యూఢిల్లీ) అప్టు :315
315– 306 = 9 :: రు.261-00

3343 : పి.ఎస్. రావు (నవీ ముంబయ్) అప్టు : 309
309 – 306 = 3 :: రు.87-00

3344 : ఎమ్.ఆర్. రావు (హైదరాబాద్) అప్టు : 319
319 – 306 = 11 :: రు.319-00

3375 : పి. సత్యవతి (విజయవాడ) అప్టు : 315
315 – 306 = 9 :: రు.261-00

3426 : వై. శ్రీలక్ష్మి (హైదరాబాద్) అప్టు : 311
311 – 306 = 5 :: రు.145-00

3438 : వి. బాలకృష్ణ (హైదరాబాద్) అప్టు : 311
311 – 306 = 5 :: రు.145-00

3445 : సి.ఎస్. శాస్త్రి (సికిందరాబాద్) అప్టు : 315
315 – 306 = 9 :: రు.261-00




2018 జనవరి నెలలో
'యడ్లపాటి వారి ఇల్లు' ప్రాంగణంలో
రెండు పడక గదుల విశాలమైన భాగం కిరాయికి లభించును.
అవసరపడిన వారు సంప్రదించగలరు.
ఫోన్ నెం. :: 040 - 27071500

3452 : వై. కృష్ణమూర్తి (విశాఖ) అప్పటు : 315
315 - 306 = 9 :: రు.261-00
3453 : కె. సుభా రఘునాథ్ (ముంబయ్) అప్పటు : 315
315 - 306 = 9 :: రు.261-00
3465 : వి. నిర్మల (హైదరాబాద్) అప్పటు : 316
316 - 306 = 10 :: రు.290-00
3516 : కె.వి.ఎస్. శ్యామ్‌సుందర్ (హై'బాద్) అప్పటు : 313
313 - 306 = 7 :: రు.203-00
3536 : వై.ఎన్. కాలేజి (నరసాపురం) అప్పటు : 314
314 - 306 = 8 :: రు.232-00
3545 : వల్లభాపురం జనార్దన (మహ'నగర్) అప్పటు : 314
314 - 306 = 8 :: రు.232-00
3554 : పి. శారదాంబ (హైదరాబాద్) అప్పటు : 316
316 - 306 = 10 :: రు.290-00
3560 : కె. రేవతి (హైదరాబాద్) అప్పటు : 310
310 - 306 = 4 :: రు.116-00
3591 : డి. లక్ష్మణరావు (విశాఖ) అప్పటు : 309
309 - 306 = 3 :: రు.87-00
3602 : డి. అశోక్ కుమార్ (విజయవాడ) అప్పటు : 315
315 - 306 = 9 :: రు.261-00
3632 : పి. సత్యనారాయణ (విశాఖ) అప్పటు : 309
309 - 306 = 3 :: రు.87-00
3633 : సి. సుష్మ (న్యూ ఢిల్లీ) అప్పటు : 308
308 - 306 = 2 :: రు.58-00
3635 : జె.బి. గుప్తా (ముంబయ్) అప్పటు : 309
309 - 306 = 3 :: రు.87-00
3637 : ఎం. ఉదయలక్ష్మి (కరీంనగర్) అప్పటు : 310
310 - 306 = 4 :: రు.116-00
3639 : శింగరాజు రవీంద్ర (నందిగామ) అప్పటు : 310
310 - 306 = 4 :: రు.116-00
3642 : ఐ.పి. సుహాసిని (చెన్నయ్) అప్పటు : 310
310 - 306 = 4 :: రు.116-00
3643 : అమిరపు సీతారాం (బెంగుళూరు) అప్పటు : 311
311 - 306 = 5 :: రు.145-00
3647 : అల్లూరి సీతారామరాజు లైబ్రరీ (విజయవాడ) అప్పటు : 313
313- 306 = 7 :: రు.203-00
3652 : వరలక్ష్మి (హైదరాబాద్) అప్పటు : 315
315 - 306 = 9 :: రు.261-00
3653 : మండవ కృష్ణచంద్ (విజయవాడ) అప్పటు : 316
316- 306 = 10 :: రు.290-00
3654 : బి. శశికుమార్ (హైదరాబాద్) అప్పటు : 316
316- 306 = 10 :: రు.290-00
3655 : ఏలూరి సుమతి (బెంగుళూరు) అప్పటు : 316
316- 306 = 10 :: రు.290-00
7013 : ఆర్.వి. చలపతిరావు (చంద్రపూర్) అప్పటు : 313
313 - 306 = 7 :: రు.203-00
7048 : జలంధర (చెన్నయ్) అప్పటు : 314
314 - 306 = 8 :: రు.232-00
7054 : డి.ఎల్.ఎన్. రావు (బెంగుళూరు) అప్పటు : 308
308 - 306 = 2 :: రు.58-00
7057 : ఎమ్. నాగేంద్రమ్మ (హైదరాబాద్) అప్పటు : 317
317 - 306 = 11 :: రు.319-00 ✪

# 2018 స్వాతంత్ర్యదినోత్సవం / దీపావళి
# ప్రత్యేక సంచికలలో ప్రచురణార్థం
# కథలకు ప్రత్యేక ఆహ్వానం!

## ప్రచురింపబడిన ప్రతి కథకూ సముచిత పురస్కార పారితోషికం!

● ఈ ప్రత్యేక సంచికలు భారీ స్థాయిలో వెలువడనున్న కారణంగా ఉచిత ప్రతులు పంపడం సాధ్యం కాదు. ఆ కారణంగా కథకు కేటాయించిన పురస్కార పారితోషికం మొత్తం నుంచి ప్రత్యేక సంచిక ఖరీదును మినహాయించుకుని కథ ప్రచురింపబడిన ప్రత్యేక సంచికను కథకులకు పంపడం జరుగుతుంది. ఈ ముఖ్య నిబంధనకు అంగీకారమైన కథకులకు మాత్రమే ఈ ఆహ్వానం!!

### కథకులకు సూచనలు

- కథాంశం ఏదైనా కావచ్చును. కథలు వ్రాతప్రతిలో 20 పేజీలలోపు ఉంటే ఉభయతారకం.
- కథలు 'రచన కథాపీఠం కథల స్థాయి'కి దీటైనవిగా ఉండాలి. ఈ ఒక్క సూచనే ఎలాంటి కథలకు ఈ ఆహ్వానం అన్నది కథకులకు చెప్పకనే చెబుతుంది.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- ఇ-మెయిల్ ద్వారా కథలు పంపినా, విధిగా పోస్టు ద్వారా పంపాలి. 'రచన' అచ్చు పత్రికని గుర్తుంచుకోవాలి.
- తగినన్ని పోస్టలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవరు జత చేసిన వారికి మాత్రమే ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం జరుగుతుంది. అయినా జెరాక్స్ కాపీలు ఉంచుకోవడం మంచిది, ఇండియా పోస్టు వారి సేవలను దృష్టిలో పెట్టుకుని. మరే విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకూ తావు లేదు.
- కథలు సంపాదకుడు, 'రచన' పేరిట, 'రచన' చిరునామాకి మాత్రమే పంపాలి.
- కథలు అందిన రెండు నెలల్లో వాటి ప్రచురణ గురించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.
- **కథలను సాధారణ ప్రచురణకు స్వీకరించడమంటూ ఉండదు.**
- సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టి పేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.

**స్వాతంత్ర్యదినోత్సవం ప్రత్యేక సంచికకు ముగింపు తేదీ : మే 21, 2018**

**దీపావళి ప్రత్యేక సంచికకు ముగింపు తేదీ : ఆగస్టు 21, 2018**

**రచనలు పంపవలసిన చిరునామా :**

సంపాదకుడు, 'రచన' ఇంటింటి పత్రిక : 1-9-286/2/పి : విద్యానగర్
హైదరాబాద్ - 500 044 (ఫోన్ : 040 - 27071500)

# శ్రీ కాళీపట్నం రామారావు

# 94వ జన్మదినోత్సవం :: 9 నవంబర్ 2017

ఈ సందర్భంగా రెండు పుస్తకాలు **'యజ్ఞం'తో పదేను** – కారా కథలు,
**కాళీపట్నం సాహిత్యావలోకనం** – వ్యాససంపుటి
వెలువడుతున్నాయి




పేజీలు : 392, వెల : రూ. 160/-



పేజీలు : 184, వెల : రూ. 110/-

పుస్తకాలు కావలసినవారికి :
పుస్తకాలు రిజిష్టర్ పోస్టులో పంపిస్తాం. ఎం.ఓ. పద్ధతి లేదు. మా అకౌంట్‌లో డబ్బులు జమ చేయండి.
మా ఫోన్ నెంబర్‌కి మీ వివరాలు ఎస్.ఎం.ఎస్. చేయండి. లేదా ఇమెయిల్ ద్వారా వివరాలు తెలియచేయండి.
Phone : 9866559867, email : kavyaph11@gmail.com

**Bank Details :** KAVYA PUBLISHING HOUSE, A/c. 060411100000681
Andhra Bank, Vidyanagar Branch, IFSC Code No. ANDB 000 0604

# ఉత్తర రచన

మన(సు)లో మాట!

మీ ఆధ్వర్యంలో నూతన సొగసులు సంతరించుకొంటున్న మన 'రచన' పది కాలాల పాటు నిర్విఘ్నంగా రావాలని మన సారా కోరుకుంటున్నాను.

– దూర్వాసుల దక్షిణామూర్తి (విశాఖపట్టణం)

*(మీ బోటి రచనాభిమానుల అండదండలతోనే ఇన్నేళ్లుగా 'రచన' ప్రస్థానం సాగుతూ వస్తోంది. అలాగే కొనసాగించా లన్నదే నా తాపత్రయం! – శాయి)*

సెప్టెంబరు 'రచన' చదివేను. సంచిక మొత్తంలో మీ ఎడిటోరియల్ నా మనసును కలిచి వేసింది.

ఒక్క మనిషి (చాలా మంది రచయితల సహకారంతో అయినా) క్వాలిటీ మాసపత్రిక, ఠంచనుగా గంట కొట్టినట్టు 1వ తారీకు కల్లా పోస్ట్‌లో పడేటట్టు, 25.9 ఏళ్లు నడపటమంటే అది ఒక అద్భుతం! దానిలో ఎంత 'గ్రంట్ వర్క్' ఉంటుందీ మీ ఎడిటోరియల్ చదివిన ఎవరికైనా అర్థమవుతుంది.

ప్రతి జీవికి జీవనప్రమాణం నిర్ధారింపబడే వుంటుంది. ఇది ఫిలాసఫీ కాదు... సైంటిఫిక్ ఫాక్ట్! మీరు ఇప్పుడు తీసుకున్న నిర్ణయం, అదే 4 నెలలకోసారి సంచిక తీసుకురావడం, 4 ఏళ్ల కిందటే తీసుకోవాల్సిందని నా కనిపిస్తోంది. రజనీకాంత్ చెప్పినట్టు 'గతం గతం' ('గతం గతః' అని చిన్నప్పటి జ్ఞాపకం).

మీరు చెప్పిన దినచర్యలో లంచ్ మిస్సయింది. దాని సంగతి ఆలోచిస్తే కొంచెం బాగుంటుందేమో!

విజయ్‌పత్ సింఘానియా ప్రస్తావన అప్రస్తుతమేమో? 'డోన్ట్ వాష్ యువర్ డర్టీ లెనిన్ ఇన్ ది పబ్లిక్' అంటారు. ప్రతి కుటుంబంలోను లోపాలు, కష్టనష్టాలు ఉంటాయి. వాటిని పట్టించుకోకుండా ముందుకు నడవడమే సామర్థ్యత!

ఇన్నాళ్లు మీరు చేసిందదే!

'రచన' వ్యవహారాలు మీరే మరో ఐదేళ్లు (కనీసం) నడిపితే బాగుంటుందని నా కోరిక!

– డా॥ వై.ఎస్.సి. బోస్ (విశాఖపట్టణం)

*(మీ సహృదయ స్పందన... గత ఏడాది దాకా ఏకాగ్ర దృష్టిని నిర్దేశించుకున్న పాతికేళ్ల లక్ష్యం నించి మరల్చలేక పోయేను. అది పూర్తయిన మీదటనే రచనాభిమానుకు ఏనాడూ బకాయి పడకూడదన్న ఆలోచన మొదలయింది. దానికి తోడు ఇండియా పోస్టు వారి లీలలు మా సహనాన్ని హద్దుమీరి పరీక్షించడం, కొరియర్ వ్యవస్థను ఆశ్రయించా లనుకోవడం, దాని ఖర్చుల బేరీజు... అనేకానేక ఆలో చనలు, తర్జన భర్జనల తర్వాత... చివరికి మొన్న ఆగస్టు 15న ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పదేళ్లకు పైగా లంచ్ మిస్ కావడం శరీరానికి అలవాటై పోయింది. ఇప్పుడు దాన్ని సవరించాలంటారా? 2013 ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు సంచికల సంపాదకీయాలను గుర్తుచేసుకుంటే మకిలి పట్టిన బట్టలను ఇప్పుడు ఎందుకు ఉతకాల్సి వచ్చిందో అవగతమౌతుంది. మీ కోరిక తప్పక తీరగలదనే నా ఆశాభావం! – శాయి)*

నేను ఇంచుమించు 'రచన' మొదలైనప్పటి నుండి పాఠకు రాలిని; అభిమానిని; చందాదారుని. ఈ మధ్య తపాలా శాఖ వారి లీలల వల్ల రెండు మూడు సంచికలు అందనప్పుడు, మిమ్మల్ని మళ్లీ ఇబ్బంది పెట్టలేక బజారులో స్టాల్స్‌లో కొనుక్కో వలసి వచ్చినా 'రచన' చదివే అదృష్టాన్ని మాత్రం కోల్పోదలు చుకోలేదు. సెప్టెంబరు సంచికలో మీ సంపాదకీయం, లోపలి పేజీలలో ప్రకటనలు చదివి గుండె చెరువు చేసుకున్నాను. అంటే ఇకముందు 'రచన' నెల నెలా చదివే భాగ్యం కోల్పోతున్నామన్న మాట. ఐనా మీ కష్టం అర్థం చేసుకోగలను. ఇందుతో 'అంగీకార పత్రం' జతచేస్తున్నాను. కొత్త ప్రణాళిక వర్తింపజేయ కోరుతాను.

– ఆదుర్తి విజయామూర్తి (విశాఖపట్టణం)

*(చిత్రంగా ఈసారి మొదటి మూడు ఉత్తరాలూ విశాఖ నుంచే! దాన్నే పుట్టింటి ప్రేమ అంటారేమో! మీరు తొలి నాటి చందాదారుల్లో ఒకరని బాగా గుర్తుంది. పత్రిక అందనప్పుడు తెలియజేస్తే వెంటనే పంపేవాడిని ... 2018లో మాత్రం ఇప్పటిలా మరో కాపీ పంపడం ఎలాగూ కుదరదు కదా!... నెల నెలా ఓ ఐదు పదేళ్లు చదవడం కన్నా ఈ కొత్త ప్రణాళిక అమలుతో అంతకు మించి ఎక్కువ కాలం చదువుకునే వీలుంటుందేమో గదా!... ఆలోచించి చూడండి! – సం॥)*

కావేరీ పుష్కరాలకి, ఇంకా చాలా యాత్రలకి వెళ్లటం వలన సెప్టెంబరు సంచిక ఈ రోజే (22/9) తెరిచాను. సంపాదకీయం లోను, ఇంకా 90వ పేజీలోను, మరో చోట 'రచన' 2018 విడుదల గురించి, పత్రిక వెలువరించటం గురించి వ్రాసారు. ఎందుకో అవి చదువుతుంటే మనసుకు మంచిగా అనిపించ లేదు. చందాదారులకు మీరు ఋణపడి ఉండకుండా క్లియర్‌గా ఎప్పటి కప్పుడు వుండాలన్న మీ ఆలోచన అభినందనీయం! పాఠకుల, చందాదారుల పట్ల మీ నిబద్ధతకు నమస్సులు. మీ వీలునామా ప్రస్తావన, పత్రికను వెలువరించడంలో మీ కష్ట నష్టాలు... వీటి వివరణ చదువుతూంటే మనస్సుకి ఎందుకో బాధగా అనిపించింది. 1993 నుంచి 'రచన' కొని, చందాకట్టి చదువుతున్నాను. 'రచనను మా జీవితాల్లో భాగం చేసేసారు.

నెల మొదట్లో సాలరీ తీసుకోవటం, పెన్షన్ ఎస్ఎమ్ఎస్ చూసుకోవటం కన్నా 'రచన' అందుకోవటం చాలా ఆనందా న్నిచ్చే విషయమంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

'రచన' హాజ్ బికేమ్ ఆ మేజర్ పార్ట్ ఇన్ మై లైఫ్.

యు మేడ్ ఇట్ సో. ఇటీజ్ ట్రూ!

పత్రిక పట్ల మీ ఆధ్యత, చందాదారులపట్ల మీ నిబద్ధత

నన్ను చాలా కదిలించాయి. 'రచన' మీ చేతుల్లోంచి మాకు ఎప్పటికీ చేరుతూనే ఉండాలన్న దురాశ నాది. ఆ దేవదేవుడు మీకు ఎల్లప్పుడూ శక్తిని, ఆయురారోగ్యాలని మెండుగా దండిగా ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. మా ఇంట్లో 'రచన' చూసి, చదివి, ఇష్టపడి ఎంతమంది మా ఫ్రెండ్స్, కజిన్స్, నైబర్స్... 'రచన' కొంటున్నారో! 'రచన' ఇంట్లో వుండటం ఒక గౌరవంగా చాలా సార్లు నేను ఫీల్ అయ్యాను.

చందా విషయంలో నాకు కొంత కన్ఫ్యూసన్ ఉండింది.

నేను రెండు మూడు నెలల క్రితం రు.450/-కి చెక్ పంపించాను. రు.1,116/-ప్రత్యేక రజతోత్సవ సంచికకి పంపించాను. 2018లో 'రచన' క్వార్టర్లీగా వెలువడుతుందన్నారు. దానికొరకు పుస్తకం పొందాక పంపవచ్చు సొమ్ము అన్నారు. కాని అందులో మీకు రిస్క్ ఆర్ లాస్ ఫాక్టర్ లేదా? ఎవరైనా పంపకపోయినా, బద్ధకించినా, మరచిపోయినా మీకే ప్రాబ్లమ్ కదా... అఫ్‌కోర్స్ దిస్ ఈజ్ మై ఒపీనియన్. ప్రీపెయిడ్ సిస్టమ్‌పై పంపితే మంచిది కదా...మాబోటివాళ్లం ముందుగా పంపేసి, నిశ్చింతగా పత్రిక వస్తుంది కదా అని ఊపిరి పీల్చుకుంటాం... జస్ట్ దిస్ ఈజ్ ఎ సజెషన్ ఫ్రమ్ మై సైడ్. థింక్ ఆఫ్ ఇట్.

రజతోత్సవ సంచిక కూడా పార్ట్, పార్ట్‌గా వస్తుంది అన్నట్లు అర్థమయ్యింది. అంటే 3/4 రజతోత్సవ సంచికకు రెస్ట్ ఆఫ్ దట్ ఉగాది సంచిక అని. యామ్ ఐ రైట్? ఎందువల్లో నాకు చాలా కన్ఫ్యూసన్‌గా వుంది. ఇవన్నీ ఫోన్ చేసి అడగవచ్చు... కాని మీ వాల్యుబుల్ టైమ్ వృథా అవుతుందని, పేపర్ మీద అయితే వివరంగా అడగవచ్చునని ఇలా ఈ ఉత్తరం. వీటికి పత్రికాముఖంగా సమాధానమిచ్చినా, పర్సనల్‌గా రాసినా సంతోషమే! నాకు ఎప్పటికైనా మీ 'రచన' ఆఫీసుని, మిమ్మల్ని ప్రత్యక్షంగా కలవాలని. మా అబ్బాయి ఒక ఎన్ఎమ్‌సిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, హైదరాబాద్‌లో. కాని గోదావరి జిల్లాల మీది ప్రేమతో నేను ఇక్కడే! ఈమాటు హైదరాబాద్ వస్తే నా ఫస్ట్ విజిట్ మన పత్రిక ఆఫీసే... విత్ యువర్ కైండ్ పర్మిషన్. అది కూడా నాకి పిలిగ్రిమేజ్‌తో సమానం. మీ కన్నా చాలా, అన్ని విషయాల్లో చిన్నదాన్ని అయినా మీకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలని ఇవ్వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ...

– దంటు జగదీశ్వరి (ఏలూరు)

*(మీ సుదీర్ఘమైన ఉత్తరాన్ని యథాతథంగా ప్రచురించ డానికి కారణం మీకు లాగానే మరికొందరూ ఇలాంటి అనుమానాలనే వ్యక్తం చేయడం. మీరు ప్రశాంత చిత్తంతో సెప్టెంబరు సంచికలోని ప్రకటనలను చదవలేకపోయేరని తోస్తోంది. 320 సంచిక వరకూ చందా కట్టిఉన్న వారం దరికీ ఉగాది సంచిక అందుతుంది. ఆపై సంచికలు పొంద డానికి ముందుగా అంగీకారపత్రం కోరేము. రచనాభి మానులపట్ల మాకున్న ప్రగాఢ నమ్మకమే ఇందుకు కారణ మని మరోసారి చెబుతున్నాము. రిస్క్ ఫాక్టర్ దేనిలో లేదు గనుక! రచనాభిమానుల నుంచి అలాంటి రిస్క్ ఎదురు కాదనే అనుకుంటున్నాము. అన్నట్లు క్వార్టర్లీ కాదు... నాలుగు నెలలకోసారి. వ్యక్తుల కన్నా వాళ్లు చేసే పనులే ముఖ్యం అని నా అభిప్రాయం. ఏమంటారు? – సం॥)*

సెప్టెంబర్ 'రచన' సంచికలో2018 నుంచి ప్రత్యేక సంచికలు మాత్రమే వస్తాయని తెలియచేశారు. నా చందా వివరాలు .... సబ్‌కోడ్ నెం. 2229 అప్‌టు : 324. ఉగాది సంచిక 307 టు 350 అన్నారు. నా చందా 324 వరకు ఉంది.

నేను ఎంత చెల్లించాల్సివస్తుందో తెలియ చేయండి.

'రచన' నెల నెలా రాదంటే... చాలా బాధగా ఉంది. 'రచన' పుట్టిన నుంచి 'రచన'తో ఉన్నాము. మీరు ప్రత్యేక సంచికలకు అంగీకార పత్రం పంపమన్నారు... కానీ 'రచన' నుండి ఆ పత్రం కట్ చెయ్యలేకపోయాను... మల్లాది 'ఫామిలీ ఆల్బమ్' ఉంది వెనుక. నా అంగీకారం ఈ మెయిల్ ద్వారా తెలియ చేస్తున్నా. అయినా పత్రికలోది మాత్రమే పంపాలంటే పంపుతాను. నా చందా వివరాలు చూసి, నేను ఎంత చెల్లించాలో తెలియచేయండి. మరొక విన్నపం... మీ దగ్గర 'పితృవనం' ...కాటూరి విజయసారధి అనుకొంటా... నవల దొరుకుతుందా? వివరాలు తెలియచేస్తారని ఆశిస్తాను.

– హోతా లక్ష్మి (హైదరాబాదు)

*(మీకు ఉగాది సంచిక మరేవిధమైన చెల్లింపులూ లేకుండా అందుతుంది. అంగీకారపత్రం కాగితం మీద రాసి పంపినా సరిపోతుంది. అది కేవలం మా అంచనాల కోసం మాత్రమే! ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో బహుమతి పొందిన అతి మంచి నవల 'పితృవనం'. దాన్ని వ్రాతప్రతిలో చదివే అవకాశం నాకా రోజుల్లో లభించింది. నేను పోరితేనే విజయసారధి దాన్ని పోటీకి పంపేరు. ఇప్పుడు ఎక్కడా దొరికే అవకాశం లేదు. దొరికితే మరలా 'రచన'లో వేద్దామనే ఆలోచన కూడా ఉంది. – సం॥)*

ఇంకా ఎన్నో మరెన్నో ఏళ్లు 'మన' ఇంటింటి పత్రిక 'రచన' కొనసాగుతుందనే ఆకాంక్షిస్తూ, మీకు ఆ జవసత్వాల్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ని ప్రార్థిస్తూ...

– కె. మురళీ మోహన్ (విజయవాడ)

అక్టోబర్,2017 'రచన'లో ప్రచురితమైన కథలు నచ్చినవి. కథావస్తువులు భిన్నంగా వుండి చదివించినవి. ఆసరా, దీపశిఖ, *మానస గంగ, బహుళ తారల బొమ్మ, కృష్ణవేణి*... వేటికవే సాటి. మానవసంబంధాలు ఆధారం చేసుకుని రాసినవి.

'రచన' కథల ప్రత్యేకత ఇదేకదా! *'ఓ బానిస కథ'* హింసించే భార్యల మీద విరుచుకుపడింది. *'కృష్ణవేణి'* కథ గుండెను పిండేసింది. *'దీపశిఖ'* ఒక శాపగ్రస్థురాలి కథ. *'ఆసరా'* భాధ్యతను నెత్తినేసుకొని ఆవిరైపోయిన మహిళామణి దీనగాథ. *'మానస గంగ'* మానవత్వం ఇంకా బతికే వున్నదని చెప్తుతుంది. సినిమా పిచ్చోళ్ల కథ *'బహుళ తారల బొమ్మ'*.

## పజిలింగ్ పజిల్ - 306 :: 'కీ' సొల్యూషన్

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 అం | 2 గ | ర | 3 స | ■ | 4 తే | నె | 5 చం | ద్రు | 6 డు | ■ | 7 బా | హు | 8 బ | లి | ■ |
| 9 తిం | ■ | తా | ■ | 10 తి | 11 ల | లు | ■ | చ | ■ | 12 కా | 13 వ | లి | ■ | ద్ధ | ■ | 14 స |
| 15 త్రి | భు | జ | ము | ■ | ఘు | ■ | 16 తై | ల | ము | ■ | లు | ■ | 17 పం | కం | మ | న్ను |
| ణి | ■ | యం | ■ | 18 స | వృ | 19 రు | ■ | ■ | ■ | 20 శై | వ | 21 ము | ■ | ■ | ■ | తి |
| ■ | 22 రా | తి | బొ | మ్మ | ■ | 23 గా | న | 24 కో | కి | ల | ■ | 25 సు | రా | 26 పా | నం | ■ |
| 27 శి | ■ | ■ | ■ | 28 తి | 29 ల | కం | ■ | టో | ■ | 30 ము | 31 దు | రు | ■ | న | ■ | 32 తు |
| 33 శి | ఖా | 34 మ | ణి | ■ | త్తు | ■ | 35 అ | శ్వ | ము | ■ | గ్ధ | ■ | 36 క | వ | ల | లు |
| రం | ■ | ర | ■ | 37 సం | క | 38 రం | ■ | రు | ■ | 39 గో | ము | 40 ఖం | ■ | ట్ట | ■ | వ |
| ■ | 41 త | ల | పో | త | ■ | 42 నే | రే | డు | పం | డు | ■ | 43 డం | బ | ము | లు | ■ |

'రచన'కు, రచయితలకు అభినందనలు!

– ప్రొఫెసర్ పంజాల నరసయ్య (హైదరాబాదు)

కాగితం మీద చిన్న అక్షరం రాయాలన్నా ఏకాంతం కోరుకుంటాను. అది ఇప్పుడు (19/9) దొరికింది. కొన్ని అలవాట్లు మనతోపాటు పుట్టి పెరుగుతూ వుంటాయేమో! అందులో ఇది ఒకటి. 'భారతి' లాంటి పుస్తకం తేవాలని కోరుకుని ఆ కల నెరవేర్చుకున్నందుకు ముందుగా మీకు నా అభినందనలు. ఎటువంటి వ్యాపార ధోరణులు లేకుండా, ఒక సవాలుకు జవాబుగా, 25 సంవత్సరాలు దాటి ఇంకొక నాలుగు కాదు తొమ్మిది అడుగులు ఎక్కువేసి మీ లక్ష్యాన్ని సాధించారు. ఎందరో ఔత్సాహికులైన యువకులకు మీరు మార్గదర్శిగా నిలిచారు.

ఈ ప్రయాణంలో నాలాంటి పాఠకులనెందరినో ప్రతీ నెలా 'రచన' ద్వారా పలకరిస్తూ మాకు ఆత్మీయులైపోయారు. మీ ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. మీకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. 30 ఏళ్లు, 35 ఏళ్లు వుద్యోగం చేసి పదవీవిరమణ చేసే సమయంలో ఒక వుద్యోగి ఎంతటి అయోమయానికి, ఆందోళనకు గురవుతాడో, అటువంటి ఒక వుద్వేగం మీ సెప్టెంబరు, 2017 సంపాదకీయంలో మాకు కనిపించింది. ఏ పని కయినా ఒక మొదలు, ఒక ముగింపు వుంటాయి. ఆదర్శవంతంగా, ఋజుమార్గంలో మీ లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. మీరు గర్వపడవలసిన సమయమిది. ఇంకా ప్రత్యేక సంచికల భారం మీ భుజాల మీద వుండనే వుంది.

ఇక మీదట మీ తీరిక సమయాన్ని మీలోని రచయితకివ్వండి. ఇన్నాళ్ల మీ అనుభవాలను, ఆలోచనలను, ఆకాంక్షలను రచనలుగా మలిచి అందించండి. మీ నుంచి ఎన్నో మంచి రచనల కోసం మేము ఆతృతగా ఎదురు చూస్తున్నాము.

– జి.ఎ. మంగాదేవి (హైదరాబాదు)

*(మీలా ఏకాంతం లభించినప్పుడే రాయగలగడం చాలామందికి లాగానే నాకూ ఉన్న అలవాటు. 'శ్రీచంద్ర' పేరిట కథలు రాసిన మీరు ఏకాంతం కోరుకోవడంలో వింతేముంది? 'భారతి' లాంటి పత్రికే తేవాలన్న కోరిక, ఆపాటి ధైర్యం నాకెన్నడూ లేవు. కానీ రచనాభిమానులు ఆ పోలిక తెచ్చి నన్ను చాలా ఇబ్బందికి లోనయ్యేటట్టు చేసేరు. ఆంధ్ర సచిత్ర వారపత్రిక, యువ, జ్యోతి... ముఖ్యంగా వాటి ఉగాది, దీపావళి సంచికలంటే ప్రాణం! ఆ ప్రచురణలన్నీ ఆగిపోయిన తర్వాతనే ఓ పత్రిక పెట్టాలన్న ఆలోచన వచ్చింది. ఆ మూడు పత్రికల కలగాపులగమే 'రచన'గా రూపాంతరం చెందింది. తీరిక సమయం గురించి ప్రస్తావించేరు... ప్రత్యేక సంచికల తయారీలో తీరిక లభించడం దుర్లభం. వాటిలో భాగంగానే అలాంటి ప్రయత్నం చేయాలనే ఆలోచన చాలా కాలంగా నానుతూనే ఉందిగానీ... మరీ వ్యక్తిగతం అయిన దాన్ని రచనాభిమానులు ఎలా స్వీకరిస్తారా అనే సంకోచమూ ఉంది. దాన్ని సూక్ష్మంగా ఎలా చెప్పాలన్నదాని గురించి బ్లూప్రింట్ బుర్రలో తయారుగానే ఉందిగానీ... చేయగలనో లేదో ఇప్పుడే నిర్ధారణగా చెప్పబూనడం కష్టం... చూదాం! – శాయి)*

రచన' మాసపత్రికను ప్రారంభం నుంచీ చదువుతున్నా కూడా ఆ పత్రికతో నాకంటూ ఒక అనుబంధం అందులో నా రచనలు ప్రచురితమవడంతో మొదలయింది. సాహితీవైద్యానికి పంపించిన 'దాంపత్యం' కథను యెలా మార్పులు చెయ్యాలో వివరించడమే కాకుండా, అలా మార్చి వ్రాసిన కథకు కథాపీఠం పురస్కారాన్నిచ్చి నన్ను ప్రోత్సహించిన 'రచన' నిర్వాహకులను నేను యెప్పటికీ మరువలేను. ఆ తర్వాత వరసగా నిర్వహించిన కథల పోటీలలో నా కథలకు బహుమతులు రావడమూ, ప్రచు

## 2018లో

### విడుదల కాబోయే పుస్తకాలు

- రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి
- రచన ప్రతిష్ఠాత్మక ఉగాది ప్రత్యేక సంచిక
- రచన స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచిక
- ఆనాటి ఆంధ్రపత్రిక ఆహ్లాదకర కథలు... అలనాటి బాపు బొమ్మలతో!
- రచన ప్రతిష్ఠాత్మక దీపావళి ప్రత్యేక సంచిక

రణార్హమవడమూ జరగడం వలన 'రచన'తో నా అనుబంధం మరింత పటిష్ఠమైంది.

అపురూపమైనవీ, ఆపాతమధురాలైనవీ, విలువైనవీ అయిన రచనలను ప్రచురించడం కేవలం 'రచన'కు మాత్రమే వున్న ప్రత్యేకత! అటువంటి 'రచన' పత్రిక రజతోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో నా హృదయపూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాను. కానీ, 'రచన' ఇంక ప్రతినెలా రాదనీ, కొన్ని ప్రత్యేకమైన పండుగలలో మాత్రమే వెలువరిస్తామనీ నిర్వాహకులు ప్రకటించడం కాస్త బాధనిపించినా, యెంతగా ఆలోచించకపోతే యింత బాధ్యతగా నడిపే పత్రిక గురించి యిటువంటి నిర్ణయం తీసుకున్నారో నిర్వాహకులని కూడా అనిపించింది.

ఇకముందు 'రచన' పత్రిక పండుగవేళలలో మాకు ప్రత్యేకమైన సాహిత్యవిందు చేస్తుందని ఆశిస్తున్నాను.

– జి.యస్.లక్ష్మి (హైదరాబాదు)

మార్పులను స్వాగతిస్తున్నాము. ఎంతో దూరదృష్టితో తీసుకున్న నిర్ణయమేమో యిది అని అనిపిస్తోంది. ఏదేమైనా మార్పు మంచికి దారితీస్తే సంతోషమే క(స)దా!

– దేవరం సతీష్ కుమార్ (కరీంనగర్)

*(తొలినాటి పాఠకచందాదారులైన కారణంగానే కాబోలు రెండు వాక్యాలలో మా అంతరంగాన్ని అలవోకగా ఆవిష్కరించగలిగేరు. సాధ్యమైనంతలో అందరి మన్ననలనూ పొందే విధంగా శ్రమించి రచనాభిమానులను అలరించాలన్నదే మా అభిలాష... ధ్యేయం! – సం॥)*

పత్రికలోని కథలు, మిగతా వాటి కంటే మీరు ప్రత్యేక సంచికల గురించి రాసే విషయాలే గొప్ప ఆసక్తికరంగా ఉంటున్నాయి.

1970 దశకంలో వెలువడిన మీ (వై. రాంబాబు & శాయి) సంపాదకత్వంలో వెలువడిన 'హాస్యప్రభ'లో నా తొలి కథ 'వచ్చినా మానినా ఆగనిది' (అప్పటికె ఎన్నో కథలు రాసి, వివిధ పత్రికలకు పంపినా, అవి నన్ను వెదుక్కుంటూ తిరిగి వచ్చేసేవి) ప్రచురించారు. పాత పుస్తకాలు వెదుకుతుంటే ఆ కథ ఈ దసరా సెలవుల్లో నా కళ్ల బడింది. విషయసూచికను కూడా ఆ కథ పేజీలతో పిన్ చేయడంవల్ల పత్రిక పేరు, సంపాదకుల (మీ) వివరాలు తెలిశాయి. ఈ సందర్భంగా ఈ 40 ఏళ్ల తర్వాత మీకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రచురణ పొందిన కథారచయితగా నేను మీ చేతుల్లో పురుడు పోసుకున్నాను. ఈ అదృష్టం పొందిన చాలా మందిలో నేనూ ఉన్నాను. గర్వంగా ఉంది. గౌరవంగా ఉంది.

మీ నుండి మరిన్ని 'రచన' సంచికలు వెలువడాలని, 'రచన తెలుగు వెలుగులు' జగమంతా విరబూయాలని కోరుకుంటున్నాను.

– యన్. కె. నాగేశ్వరరావు (పెనుగొండ)

*('ముత్యాలముగ్గు' జంట వాద్యకారులు చెవులు తూట్లు పొడుస్తున్నారు. కొంచెం నా చెవులకు వినికిడి సమస్య రాకుండా చూడండి! మీరు చెప్పిన 'హాస్యప్రభ' కబుర్లు సత్యదూరం. ఆ పత్రికతో మా కెలాంటి అనుబంధమూ లేదు. ప్రతీ రచయితా ఒకప్పటి నూతన కథకుడే! ... మీకు కలిగినలాంటి అనుభవం పొంది ఉండని వారు అతి తక్కువ సంఖ్యలో ఉంటారు. ఇందుకు అసలు కారణం పత్రికల వాళ్లు కొత్త రచయితల రచనలు వస్తే శ్రద్ధ పెట్టి చూడరు. చూస్తే అనేక మంచి కథలు వెలుగులోకి వస్తాయి. ఆ కారణంగానే, తొలినాటి నుంచీ 'రచన'కి అందే ప్రతీ ఒక్క రచననూ సమగ్రంగా చదివి నిర్ణయం తీసు కోవడం జరుగుతూ వస్తోంది. ఆ రకంగా వెలుగు చూసిన కథలు కొన్ని వందలు ఉంటాయి. అది మాకు చాలా సంతోషాన్ని కలిగించిన విషయం! – సం॥)* ✪

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యద్దనపూడివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు – 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు – 500 020

# అలనాటి

# బాపు

## బొమ్మలతో

## ఆనాటి ఆహ్లాదకర కథలు

(1957 - 1968)

## సరికొత్త బాపు ముఖచిత్రాలతో

1/4 డెమీ సైజులో

440 పేజీలు :: వెల : రు. 800/-

**ఆగస్టు 2018 విడుదల !!!**

వాహిని బుక్స్

"యడ్లపాటివారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P - (రాంనగర్ గుండు దగ్గర)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044
ఫోన్ : 040 - 2707 1500

DATE OF PUBLICATION : 27-10-2017 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month

# రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి

ఐదవ భాగంగా

రచన ప్రతిష్ఠాత్మక





## ఉగాది ప్రత్యేక సంచిక

(307-350) :: 400 పేజీలు :: వెల : రు.1400/- :: బకాయిలు లేని చందాదారులకు ఉచితం!

### ఈ సంచికలో....

'రచన' వస్తోందొస్తోందన్న తొలి ప్రకటన నాటినుంచీ 'రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!' అని రాస్తూ వస్తోన్న దానిలోని అంతరార్థం నుంచీ అనేకానేక విశేషాలతో పాటుగా పాతికేళ్లుగా రచనానుబంధం కలిగిన ముగ్గురు ప్రముఖ రచయితల ప్రత్యేక (సరికొత్త) రచనలూ, తెలుగు మాసపత్రికల చరిత్ర తాలూకు సూచనామాత్ర విశేషాలూ, ఇరవై మంది అలనాటి అపురూప చిత్రకారుల అపురూప వర్ణచిత్రాలూ ప్రత్యేకం!

ఇంకా రచనాభిమానుల ఊహకందని విశేషాలూ, రచనలూ ఎన్నో...ఎన్నెన్నో...!!!

**ఇవేకాక ఇంకా...**

శ్రీరమణ : వసుంధర : కవన శర్మ : వివిన మూర్తి : ఎలక్ట్రాన్ : పాలెపు బుచ్చిరాజు : ఏల్చూరి విజయరాఘవరావు : బాలి : భమిడిపాటి గౌరీశంకర్ (కరుణాకర్ చిట్టచివరి రేఖాచిత్రంతో) తదితరుల సరికొత్త కథలు ప్రత్యేక ఆకర్షణ!

కె. రామమోహనరాయ్ (ఏనుగుల వీరాస్వామయ్య కాశీయాత్ర) :: అధికారి వేణుగోపాలరావు (నా కవిత్వంబు నిజము కర్ణాట భాష) గారల వ్యాసాలు మరీ ప్రత్యేకం!

బాపుగారి అప్రకటిత డూడిల్స్ - 56 :: జయదేవ్‌గారి సరికొత్త కార్టూన్లు - 40

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' నాలుగు భాగాలుగా, దాదాపు 1600 పైచిలుకు పేజీలతో, ఐదవ భాగం 'రచన ఉగాది ప్రత్యేక సంచికగా దాదాపు 400 పైచిలుకు పేజీలతో (1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద) అపురూపంగా వెలువడనున్నాయి!

**ఈ ప్రచురణలలో భాగస్వామ్యం పొందని వారికి :**

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి ఐదు భాగాల తాలూకు మద్దతు ధరవరలు**

- మొదటి నాలుగు భాగాలు : రు. 3,500/- (కొరియర్ ఖర్చులతో కలిపి)
- ఉగాది ప్రత్యేక సంచిక/ఐదవ భాగం : రు. 1,400/- (కొరియర్ ఖర్చులతో కలిపి)
- ఐదు భాగాల పూర్తి సెట్ : రు. 5,000/- (కొరియర్ ఖర్చులతో కలిపి)

ఈమేరకు పై ప్రచురణలను స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్(040-27071500)లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే "ఎమ్/ఎస్. రచన" పేరిట సొమ్ము పంపగలరు.

**విడుదల :: సంక్రాంతి : ఉగాది**